దేశరాజధాని ఢిల్లీలో
ఈరోజు బంగారం ధర
తులం బంగారం
(10 గ్రాములు)
1,46,450/-
(22 క్యారెట్స్)
1,59,750/-
(24 క్యారెట్స్)

# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 01 | సంచిక: 214 | ఎడిటర్: మేనం శ్యామ్ | శుక్రవారం 13-02-2026 | పేజీలు: 8

## సిరా చుక్క

బూతు గడియల్లో నిద్రలేని రాత్రులు,
వోటు వేళ వేలి మీద
మెరిసిన ముద్రలు
నిశ్శబ్దంగా మాట్లాడిన ఓటు,
గళమెత్తి పలికిన ప్రజల తీర్పు.

పోస్టర్లు కాదు పాలనను కొలిచేది,
నినాదాలు కాదు నిజాన్ని చెప్పేది,
ప్రజల మనసే అసలైన బ్యాలెట్ బాక్స్
అక్కడే పుడుతుంది భవిష్యత్
రాజకీయ రేఖ.

ఒక్కొక్క ఓటు ఓ శక్తి,
ఒక్కొక్క తీర్పు ఓ చరిత్ర,
మునిసిపల్ ఫలితాలు కాదు ఇవి,
ప్రజల ఆకాంక్షల ప్రకటన పత్రాలు ఇవి
గెలుపు కాదు గొప్పది,
ఓటమి కాదు తప్పిదం,
ప్రజల తీర్పును గౌరవించడమే
అసలైన ప్రజాస్వామ్య సంస్కృతి.

నగరాల భవిష్యత్తు చేతుల్లో ఉంది,
గ్రామాల గుండె స్పందన ఇందులో
ఉంది, కౌన్సిల్ కాదు కేవలం
కుర్చీలు కాదు,
ఇది ప్రజల కలల రాజ్యాంగం.
ఈ రోజు ఫలితం,రేపటి పాలనకు
పునాది, మునిసిపల్ ఎన్నికలు..
ప్రజాస్వామ్యానికి ప్రతిరోజూ పండుగ.

· నద్దీ శివకృష్ణ యాదవ్.
ప్రజా వాయిస్ జర్నలిస్ట్.నల్గొండ.

## మున్సిపల్ పోరు..

# ఫలితాల వేళ ఉత్కంఠ

- అభ్యర్థులకు పార్టీల 'క్యాంపు' రక్షణ!
- ఫలితాల వేళ 'క్యాంపు' రాజకీయం
- రిసార్టులకు అభ్యర్థుల తరలింపు!
- అభ్యర్థులకు గాలం వేయకుండా ప్రధాన పార్టీల ముందస్తు జాగ్రత్తలు!
- నేడే మున్సిపల్ కౌంటింగ్
- పార్టీల గుండెల్లో గుబులు 'విప్' అస్త్రంతో అప్రమత్తమైన అధిష్టానాలు!

**హైదరాబాద్ (ప్రజా వాయిస్):** తెలంగాణలో ఇటీవల ముగిసిన 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల కౌంటింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పోలింగ్ ముగిసి 73.01 శాతం ఓటింగ్ నమోదైన వేళ, గెలుపుపై ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ భారీ అంచనాలతో ఉన్నాయి. అయితే, ఫలితాల కంటే ముందే అభ్యర్థులు చేజారిపోకుండా చూసేందుకు పార్టీలు 'క్యాంపు' రాజకీయాలకు తెరలేపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అంచనాలు.. ధీమా..ఎగ్జిట్ పోల్స్ అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండటంతో, ఆ పార్టీ నేతలు 80 శాతానికి పైగా స్థానాలు దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, బీఆర్ఎస్ కూడా పట్టణ ఓటర్లు తమవైపే ఉన్నారని, ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తాయని నమ్ముతోంది. బీజేపీ సైతం కొన్ని కీలక కార్పొరేషన్లపై గట్టి ఆశలు పెట్టుకుంది.

**రిసార్టుల బాటలో అభ్యర్థులు**

ఫలితాల తర్వాత బలాబలాల సమీకరణల్లో స్వతంత్రులు లేదా స్వల్ప మెజారిటీతో గెలిచిన అభ్యర్థులు పార్టీ మారకుండా ఉండేందుకు పార్టీల

మిగతా 2లో

## కేంద్రమంత్రితో సీఎం రేవంత్ భేటీ

2

- రాష్ట్రంలో ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీ పెంపునకు బ్లూప్రింట్ సిద్ధం!
- శంషాబాద్ స్థాయికి దీటుగా మరో మూడు విమానాశ్రయాలు
- కేంద్రానికి ప్రతిపాదనలు అందజేసిన సర్కార్
- త్వరలో పట్టాలెక్కనున్న మామునూర్ పనులు
- ఆదిలాబాద్ లో జాయింట్ ఎయిర్ పోర్ట్ వ్యూహం!
- కొత్తగూడెం విమానాశ్రయానికి భూమి సిద్ధం
- త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని కేంద్రానికి వినతి





# కబ్జాకోరుల గుండెల్లో 'హైడ్రా' వణుకు

- మాదాపూర్ లో రూ. 2,200 కోట్ల విలువైన భూమి స్వాధీనం!
- హైడ్రా భారీ ఆపరేషన్ ఐటీ కారిడార్ లో కబ్జాల చెర వీడిన 11 ఎకరాల ప్రభుత్వ భూమి!
- మొండికుంట చెరువు చెంత 'హైడ్రా' ఉక్కుపాదం
- వందలాది అక్రమ షెడ్లు నేలమట్టం
- రూ. 2,200 కోట్ల ఆస్తి రక్షణ!
- ఖానామెట్ పరిధిలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని
- ఇటీవల జూబ్లీహిల్స్ లో రూ. 3 కోట్ల విలువైన పార్కు స్థలం
- తాజాగా మాదాపూర్ లో చేపట్టిన ఈ ఆపరేషన్ హైడ్రా చరిత్రలోనే అత్యంత విలువైన ఆస్తి స్వాధీనంగా రికార్డు

**హైదరాబాద్ (ప్రజా వాయిస్ ప్రతినిధి):** భాగ్యనగరంలోని ప్రభుత్వ భూములు, చెరువుల సంరక్షణే లక్ష్యంగా ఏర్పడిన 'హైడ్రా' (HYDRAA) మరో భారీ వేటను పూర్తి చేసింది. ఐటీ హబ్ మాదాపూర్ కేంద్రంగా సాగుతున్న భారీ భూ కబ్జాను భగ్నం చేస్తూ, సుమారు రూ. 2,200 కోట్ల విలువైన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ మరియు మొండికుంట చెరువు పరిసరాల్లో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు శనివారం తెల్లవారుజాము నుంచే భారీ ఆపరేషన్ నిర్వహించారు.

**నేలమట్టమైన వందలాది షెడ్లు..**

మాదాపూర్‌లోని మొండికుంట

మిగతా 2లో



## 'నా డబ్బులు.. నా కుక్కర్లు నాకు ఇచ్చేయండి!'

2

- వింత రాజకీయం ఫలితాలకు ముందే ఓటమి ఖరారు
- ఓటర్ల ఇళ్లపై పడి వసూలు చేస్తున్న అభ్యర్థి!
- పంచిన గిఫ్ట్ లు వెనక్కి అడిగిన నేత
- వీధిలో కుక్కర్లు పారేసి ఓటర్ల నిరసన!
- మున్సిపల్ ఎన్నికల ఖరీదైన ముచ్చట ఓటుకు రూ. 30 వేలు
- ఓడిపోతానని తెలిసి వసూళ్ల పర్వం!

## అంతరిక్షంలో అద్భుత ప్రయోగం కూలిపోతున్న ఉపగ్రహానికి నాసా పునర్జన్మ!

- మృత్యువు అంచున ఖగోళ యోధుడు స్విఫ్ట్ ఉపగ్రహాన్ని కాపాడేందుకు నాసా భారీ 'స్పేస్ రెస్క్యూ'!
- నింగిలో రోబోటిక్ విన్యాసం భూమి వైపు దూసుకొస్తున్న పరిశోధన నౌకను కాపాడేందుకు సరికొత్త వ్యూహం
- అంతరిక్ష చరిత్రలో సరికొత్త మలుపు పాత ఉపగ్రహాలకు ప్రాణం పోయనున్న 'రీబూస్ట్' ప్రయోగం!



**వాషింగ్టన్ (ప్రజా వాయిస్):** విశ్వాంతరాళంలో నక్షత్రాల పుట్టుకను, కృష్ణబిలాల (బ్లాక్ హోల్స్) రహస్యాలను రెండు దశాబ్దాలుగా వెలికితీస్తున్న ఒక అపర మేధావి ఇప్పుడు ఆపదలో పడ్డాడు. నాసాకు చెందిన అత్యంత కీలకమైన 'స్విఫ్ట్' పరిశోధన నౌక తన కక్ష్యను కోల్పోయి వేగంగా భూమి వైపునకు పడిపోతోంది. ఈ ఉపగ్రహాన్ని రక్షించేందుకు నాసా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ఉత్కంఠభరితమైన అంతరిక్ష యుద్ధాన్ని ప్రారంభించింది.

**సూర్యుడి ప్రతాపమే శాపమైంది..**

సాధారణంగా భూమికి 585 కిలోమీటర్ల ఎత్తులో ఉండి విశ్వాన్ని పర్యవేక్షించాల్సిన

మిగతా 2లో

# గోదావరిపై 'కార్పొరేట్' విషం

- భద్రాద్రి రాముని సాక్షిగా నది కలుషితం!
- విషతుల్యమవుతున్న గోదావరి
- కార్పొరేట్ పేపర్ మిల్లుల ఆగడాలు
- రోగాల బారిన పడుతున్న జనం!
- మిషన్ భగీరథ నీరా? రసాయనాల ద్రావణమా?
- గోదావరి తీరాన 'హైడ్రా' లాంటి ఉక్కుపాదం అవసరం!
- ముడుపుల మత్తులో యంత్రాంగం
- కాలుష్య కోరల్లో భక్తజనం



**భద్రాచలం (ప్రజా వాయిస్ ప్రత్యేక ప్రతినిధి):** దక్షిణ గంగానదిగా పిలవబడే పవిత్ర గోదావరి నది ఇప్పుడు కార్పొరేట్ శక్తుల లాభాపేక్షకు బలైపోతోంది. భద్రాద్రి రాముని సాక్షిగా పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు, నది నీటిని తాగే లక్షలాది మంది ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. ఐటీసీ వంటి దిగ్గజ కార్పొరేట్ పరిశ్రమలు నిబంధనలను తుంగలో తొక్కి, ప్రమాదకర రసాయన వ్యర్థాలను నేరుగా గోదావరిలోకి వదులుతున్న తీరుపై 'ప్రజా వాయిస్' ఇన్వెస్టిగేటివ్ రిపోర్ట్.

**నిశ్శబ్ద హంతక రసాయనాలు!**

కాగితం పరిశ్రమ నుండి వెలువడే సల్ఫర్ ఆక్సైడ్లు ($SO_x$), నైట్రోజన్ ఆక్సైడ్లు ($NO_x$), కార్బన్ డయాక్సైడ్ ($CO_2$) వంటి వాయువులు వాతావరణాన్ని దెబ్బతీస్తుంటే.. బ్లీచింగ్ ప్రక్రియలో వచ్చే సేంద్రియ, అకర్బన

మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా 'డ్రై డే'

2

- కౌంటింగ్ వేళ మద్యం దుకాణాలు బంద్
- శాంతిభద్రతలపై పోలీసుల నిఘా!
- మున్సిపల్ కౌంటింగ్ కు సర్వం సిద్ధం
- త్రిముఖ పోరులో విజేత ఎవరు?
- నేడు వెలువడనున్న ఫలితాలు!



# రాష్ట్రవ్యాప్తంగా 'డ్రై డే'

**హైదరాబాద్ (ప్రజా వాయిస్):** తెలంగాణ వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. గత మంగళవారం (ఫిబ్రవరి 11) జరిగిన పోలింగ్‌లో 73.01 శాతం ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### కౌంటింగ్ వేళ మద్యం బంద్..

ఫలితాల వెల్లడి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా కౌంటింగ్ జరిగే అన్ని మున్సిపల్ కేంద్రాల్లో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి ప్రక్రియ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలను మూసి వేయాలని అధికారులు ఆదేశించారు.సైబరాబాద్ పరిధిలో నిఘా.. శేరిలింగంపల్లి జోన్ (ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం), కుత్బుల్లాపూర్ జోన్ (ఎల్లంపేట, అలియాబాద్, ముడిచింతలపల్లి) పరిధిలోని వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లను మూసివేస్తున్నారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని పోలీస్ కమిషనరేట్లు హెచ్చరించాయి.







# పేదలకు 'కార్పొరేట్' వైద్యం

- సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్!
- ఆరోగ్య తెలంగాణకు సరికొత్త చిరునామా
- మార్చి 19న 1000 పడకల టిమ్స్ ఆస్పత్రి ప్రారంభం!
- సిద్ధమైన 16 ఆపరేషన్ థియేటర్లు
- ఉచితంగానే గుండె, అవయవ మార్పిడి చికిత్సలు!
- పేదలకు వరం.. సనత్‌నగర్ టిమ్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దిన రేవంత్ రెడ్డి సర్కార్!

**హైదరాబాద్ (ప్రజా వాయిస్ ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి అత్యాధునిక వైద్యాన్ని పైసా ఖర్చు లేకుండా అందించడమే లక్ష్యంగా నిర్మించిన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్) ఆస్పత్రి ప్రారంభానికి సిద్ధమైంది. సనత్‌నగర్‌లో 1000 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ మహోన్నత కట్టడాన్ని తెలుగు సంవత్సరాది 'ఉగాది' (మార్చి 19) పండుగ రోజున ప్రజలకు అంకితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### మంత్రి సమీక్ష ట్రయల్స్‌కు గ్రీన్ సిగ్నల్

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మార్చి రెండో వారం నాటికి సివిల్ పనులు, మెడికల్ ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ప్రారంభం నాటికి డాక్టర్లు, టెక్నీషియన్లు, సిబ్బంది నియామకం మరియు శిక్షణ పూర్తి కావాలని స్పష్టం చేశారు.

### సనత్‌నగర్ టిమ్స్ ప్రత్యేకతలు

..ఈ ఆస్పత్రి కేవలం జనరల్ వార్డులకే పరిమితం కాకుండా, ఒక మల్టీ-సూపర్ స్పెషాలిటీ హబ్‌గా రూపుదిద్దుకుంది- 1000 పడకల సామర్థ్యం..భారీ సంఖ్యలో రోగులకు ఇన్‌పేషెంట్ సేవలు.- 16 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు.. సంక్లిష్టమైన శస్త్రచికిత్సలకు వీలుగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మాణం.- హై-టెక్ డయాగ్నస్టిక్స్ ఇప్పటికే ఇన్‌స్టాల్ అయిన ఎంఆర్ఐ (MRI), సీటీ స్కాన్ (CT Scan), డిజిటల్ ఎక్స్-రే మిషన్లు.- గుండె సంబంధిత చికిత్సల కోసం 'కార్డియాక్ కేర్', అవయవ మార్పిడి కోసం 'ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్' విభాగాలనుప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

### అధికారులతో మంత్రి ఆరా..

సమీక్షా సమావేశంలో ఓపీ రూమ్‌లు, ఐసీయూ వార్డుల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని నాలుగు దిక్కులా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో భాగంగా, మొదట సనత్‌నగర్ యూనిట్ అందుబాటులోకి రావడం పేదలకు పెద్ద ఊరట. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులపై ఒత్తిడి తగ్గడంతో పాటు, అత్యవసర సమయాల్లో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి చికిత్స ఉచితంగా అందనుంది.మార్చి 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆస్పత్రి, తెలంగాణ వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# కేంద్రమంత్రితో సీఎం రేవంత్ భేటీ

**ప్రజా వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణలో భారీ విమానాశ్రయాలు రూపుదిద్దుకుంటోన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ధీటుగా, అత్యాధునిక సౌకర్యాలతో మరో మూడు ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలకు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుంది. వాటి నిర్మాణ పనులను ప్రభుత్వం ముమ్మరం చేస్తోంది. దీనికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసింది.తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. దేశ రాజధానిలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో భేటీ అయ్యారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను అందజేశారు. ఆ సమయంలో ఆయన వెంట ఎంపీ మల్లు రవి, రాష్ట్ర- కేంద్ర ప్రభుత్వ అధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఉన్నారు. వరంగల్ సమీపంలో నిర్మితమౌతోన్న మామునూర్, కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయల బ్లూ ప్రింట్స్, ఇతర ప్రతిపాదనలు అందజేశారుభూసేకరణ పూర్తయినందున మామునూర్ విమానాశ్రయానికి అవసరమైన పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రిని కోరారు. అలాగే- ప్రతిపాదిత కొత్తగూడెం విమానాశ్రయానికి అబ్ స్టాకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ (OLS) సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI)కి కన్సల్టెన్సీ ఫీజుల చెల్లింపునకు పాలనాపరమైన ఆమోదం తెలిపామనీ అన్నారు.దీనికోసం తెలంగాణ ప్రభుత్వం గతంలో 40.43 లక్షల రూపాయల మొత్తాన్ని విడుదల చేసింది. కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ కోసం పాల్వంచ అంతర్గామ్ వద్ద భూమిని గుర్తించామని రామ్మోహన్ నాయుడికి వివరించారు. దీనికి ప్రత్యామ్నాయ స్థలానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయం కోసం కేంద్రానికి అదనంగా 249.82 ఎకరాలు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ విమానాశ్రయం అభివృద్ధికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇదివరకే మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దీని ప్రకారం- ఇక్కడ మూడు కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మిస్తారు. విమానాశ్రయానికి ఒకవైపు పౌర టెర్మినల్, మరోవైపు ఐఏఎఫ్ స్టేషన్ ఉంటాయి. ఇది పౌర విమానాల రాకపోకలు సాగించడానికి, భారత వైమానిక దళం స్టేషన్ రూపంలో జాయింట్ గా పనిచేస్తుంది. గతంలోనే ఈ ప్రతిపాదనకు ఐఏఎఫ్ అంగీకరించింది. ఎన్ఓసీ కూడా జారీ చేసింది. ఫలితంగా విమానాశ్రయం డెవలప్మెంట్ కు మార్గం ఏర్పడింది.

# ఫలితాల వేళ ఉత్కంఠ

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్య నేతలు రంగంలోకి దిగారు.




### బీఆర్ఎస్ అప్రమత్తం..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గెలిచే అవకాశమున్న అభ్యర్థులను హైదరాబాద్ శివారులోని ఫాంహౌస్‌లు, రిసార్టులకు తరలిస్తున్నట్లు సమాచారం. 'విప్' జారీ చేసే ప్రక్రియపై కూడా వారికి అవగాహన కల్పిస్తున్నారు.

### కాంగ్రెస్, బీజేపీ వ్యూహం..

ఆదిలాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో బీజేపీ, కాంగ్రెస్ నేతలు తమ అభ్యర్థులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సూర్యాపేటలోనూ క్యాంపు రాజకీయం జోరందుకుంది.

### కౌంటింగ్ ఏర్పాట్లు ఇలా..

మహిళలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం పార్టీల అంచనాలను తలకిందులు చేస్తుందా? అన్న ఆందోళన నేతల్లో కనిపిస్తోంది. ఫిబ్రవరి 13 న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గెలిచిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం ఫిబ్రవరి 16న జరగనుంది, ఆ వెంటనే మేయర్, మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుంది.
మొత్తానికి, మున్సిపల్ ఫలితాలు వెలువడక ముందే మొదలైన ఈ 'రిసార్ట్ రాజకీయం' రాష్ట్రంలో ఎంతటి ఉత్కంఠను రేపుతుందో వేచి చూడాలి.

# 'నా డబ్బులు.. నా కుక్కర్లు నాకు ఇచ్చేయండి!'

**హైదరాబాద్ (ప్రజా వాయిస్ ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే రాష్ట్ర రాజకీయంలో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. ఎన్నికల్లో గెలుపు కోసం నోట్లు, కుక్కర్లు, గిఫ్ట్‌లు పంచిన ఒక అభ్యర్థి.. పోలింగ్ సరళిని బట్టి తను ఓడిపోతానని ముందే గ్రహించాడు. అంతే.. తక్షణమే రంగంలోకి దిగి తను పంచిన డబ్బులు, కుక్కర్లను వెనక్కి ఇవ్వాలని ఇంటింటికీ తిరిగి డిమాండ్ చేయడంతో ఓటర్లు విస్తుపోయారు.

### వీధిలో కుక్కర్ల రాశి.. ఓటర్ల ఆగ్రహం!

వార్డు పరిధిలోని ఇళ్లకు వెళ్లి "నేను గెలవట్లేదని తెలిసింది.. నా వస్తువులు నాకు ఇచ్చేయండి" అంటూ ఆ అభ్యర్థి ఒత్తిడి చేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎవరు అడిగారు మిమ్మల్ని ఇవ్వమని? ఇప్పుడు వచ్చి అడగడమేంటి?" అంటూ మహిళలు నిలదీశారు. కోపంతో తమ ఇళ్లలోని కుక్కర్లను తీసుకొచ్చి వీధి నడిబొడ్డున పారేసి నిరసన తెలిపారు. ఈ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### ఖరీదైన ఎన్నికలు.. విస్తుపోయే ప్రలోభాలు!

ఈసారి మున్సిపల్ ఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ఖరీదుగా సాగాయి.కొన్ని వార్డుల్లో ఒక్కో ఓటుకు రూ. 5,000 నుండి రూ. 30,000 వరకు పంపిణీ చేసినట్లు సమాచారం.కేవలం మద్యం, మాంసం మాత్రమే కాకుండా.. ప్రెషర్ కుక్కర్లు, వెండి కాయిన్లు, స్మార్ట్ వాచ్‌లు, చివరకు బంగారం కూడా ఎరగా వేశారు."ఇది ఎన్నికలా లేక వేలమా?" అంటూ నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు.

### తీర్పు ఎలా ఉన్నా.. పరువు పోయింది!

ఫలితాల కంటే ముందే అభ్యర్థులు ఇలా ప్రలోభాల కోసం ఖర్చు చేసిన సొమ్మును వెనక్కి అడగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా సాగిన ఈ ప్రలోభాల పర్వం, చివరికి వీధి గొడవలకు దారితీయడం గమనార్హం. రేపు వెలువడనున్న ఫలితాల్లో ప్రజలు ఎవరికి పట్టం కడతారో గానీ, ఈ 'వసూళ్ల' అభ్యర్థి ప్రవృత్తి మాత్రం నవ్వులపాలవుతోంది.







# గోదావరిపై 'కార్పొరేట్' విషం

**మొదటి పేజీ తరువాయి**

సమ్మేళనాలు గోదావరి జలాలను విషపూరితం చేస్తున్నాయి.
ఈ కలుషితం వల్ల..
గోదావరి జలాలనే శుద్ధి చేసి పంపిణీ చేసే మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు 'విషం' సరఫరా అవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.రసాయనాల ప్రభావం వల్ల నది తీర ప్రాంతాల్లోని బావులు, బోర్లలో నీరు కూడా తాగడానికి పనికిరాకుండా పోతోంది.

### యంత్రాంగం మౌనం.. ముడుపుల మత్తు?

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (PCB) ఉన్నట్టా? లేనట్టా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు నామమాత్రపు పరీక్షలు చేసి, అంతా సవ్యంగానే ఉందంటూ ప్రయోగశాల నివేదికలను మభ్యపెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రపంచ కుబేరుల వాటాలున్న కార్పొరేట్ సంస్థల నుండి అందే భారీ ముడుపులే ఈ మౌనానికి కారణమని ఆరోపణలు వస్తున్నాయి.

### చీకటి మాటున రసాయన దందా..

గత మంగళవారం రాత్రి ఐటీసీ పరిశ్రమ నుండి ప్రమాదకర కెమికల్‌ను గోదావరిలోకి వదిలినట్లు సంచలన సమాచారం అందింది. సొంత ఉద్యోగులే ఈ విషయాన్ని గుసగుసలాడుకోవడం కలకలం రేపుతోంది. 'ప్రజా వాయిస్' ప్రతినిధి క్షేత్రస్థాయిలో పర్యటించి, సారపాక సమీపంలో విడుదల చేసిన రసాయన నీటి నమూనాలను (Samples) సేకరించారు.

### అభివృద్ధా? వినాశనమా?

పరిశ్రమలే అభివృద్ధి అని భజన చేసే పాలకులు, ఆ పరిశ్రమలు చిమ్మే కాలుష్యం వల్ల సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంటే ఎందుకు నోరు విప్పడం లేదు? సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు పట్ల పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అభివృద్ధా? వినాశనమా?

పరిశ్రమలే అభివృద్ధి అని భజన చేసే పాలకులు, ఆ పరిశ్రమలు చిమ్మే కాలుష్యం వల్ల సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంటే ఎందుకు నోరు విప్పడం లేదు? సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు పట్ల పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కబ్జాకోరుల గుండెల్లో 'హైడ్రా' వణుకు

**మొదటి పేజీ తరువాయి**

చెరువు అనుకుని ఉన్న ఈ 11 ఎకరాల స్థలంలో కబ్జాదారులు అక్రమంగా పాగా వేశారు. హైడ్రా అధికారులు పోలీసుల సహకారంతో రంగంలోకి దిగి వందలాది తాత్కాలిక మెకానిక్ షెడ్లు, ఐరన్ స్టీల్ దుకాణాలు, సుమారు 30కి పైగా వాణిజ్య సముదాయాలను కూల్చివేశారు. బాధితులకు ముందస్తు నోటీసులు ఇచ్చి, తగిన సమయం కేటాయించిన తర్వాతే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు.

### వరుస ఆపరేషన్లతో భయం..

గత కొద్ది రోజులుగా హైడ్రా నగరవ్యాప్తంగా తన దూకుడు పెంచింది..ఇటీవల జూబ్లీహిల్స్‌లో రూ. 3 కోట్ల విలువైన పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకుంది.ఖానామెట్ పరిధిలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుండి విడిపించింది.తాజాగా మాదాపూర్‌లో చేపట్టిన ఈ ఆపరేషన్ హైడ్రా చరిత్రలోనే అత్యంత విలువైన ఆస్తి స్వాధీనంగా రికార్డు సృష్టించింది.



### స్థానికుల విజ్ఞప్తి:

పార్కులుగా మార్చండి..చెరువులను కబళించి వెలుస్తున్న అక్రమ కట్టడాల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ స్థలంలో పార్కులు ఏర్పాటు చేయాలని, మొండికుంట చెరువును సుందరీకరించాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జూలై 2024లో ఏర్పాటు చేసిన హైడ్రా, నగర ఆస్తుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది.

# అంతరిక్షంలో అద్భుత ప్రయోగం కూలిపోతున్న ఉపగ్రహానికి నాసా పునర్జన్మ!

**మొదటి పేజీ తరువాయి**

స్విఫ్ట్ ఉపగ్రహం, ప్రస్తుతం 400 కిలోమీటర్ల దిగువకు పడిపోయింది. దీనికి కారణం సూర్యుడిలో కలుగుతున్న తీవ్రమైన మార్పులే. సూర్యుడు ప్రస్తుతం అత్యంత క్రియాశీలంగా ఉండటంతో భూమి ఎగువ వాతావరణం వేడెక్కి వ్యాపించింది. దీనివల్ల ఏర్పడిన రాపిడికి గురై, సుమారు 1.4 టన్నుల బరువున్న ఈ నౌక తన పట్టు కోల్పోయి కిందకు దిగివస్తోంది. తక్షణమే చర్యలు చేపట్టకపోతే 2026 చివరి నాటికి ఇది భూ వాతావరణంలోకి దూసుకొచ్చి కాలిపోయే ప్రమాదం ఉంది.

**చరిత్రలో తొలిసారిగా 'రోబోటిక్' సహాయం**

ఈ విపత్తును అడ్డుకోవడానికి నాసా ఒక వినూత్నమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. సుమారు 250 కోట్ల రూపాయల ($30 మిలియన్లు) వ్యయంతో 'లింక్' అనే ఒక అత్యాధునిక రోబోటిక్ నౌకను తయారు చేస్తోంది.2026 జూన్ నెలలో ఈ రోబోటిక్ నౌకను అంతరిక్షంలోకి పంపిస్తారు.గాలిలో ఎగురుతున్న స్విఫ్ట్ ఉపగ్రహాన్ని ఈ రోబోటిక్ నౌక వెళ్ళి గట్టిగా పట్టుకుంటుంది.అనంతరం ఆ ఉపగ్రహాన్ని నెట్టుకుంటూ తిరిగి 600 కిలోమీటర్ల సురక్షిత ఎత్తుకు చేరుస్తుంది. దీనివల్ల స్విఫ్ట్ ఉపగ్రహం మరో పదేళ్ల పాటు తన పరిశోధనలను కొనసాగించే అవకాశం లభిస్తుంది.

**అంతరిక్ష వ్యర్థాలకు చెక్!**

ఈ ప్రయోగం విజయవంతమైతే ఖగోళ పరిశోధనల్లో సరికొత్త విప్లవం రానుంది. ఇప్పటివరకు పనికిరాకుండా పోయిన లేదా కక్ష్య తప్పిన ఉపగ్రహాలను అంతరిక్ష వ్యర్థాలుగా వదిలేయడం లేదా సముద్రంలో పడేయడం మాత్రమే జరిగేది. కానీ నాసా చేపడుతున్న ఈ సరికొత్త మార్గం ద్వారా పాతబడిన ఉపగ్రహాలకు తిరిగి ఊపిరి పోయవచ్చు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష వ్యర్థాల సమస్యను తగ్గించడమే కాకుండా, ఖరీదైన ఉపగ్రహాలను మళ్ళీ మళ్ళీ వాడుకునే వీలు కల్పిస్తుంది.ప్రస్తుతానికి స్విఫ్ట్ ఉపగ్రహంలోని పరిశోధనా పరికరాలను నిలిపివేసిన శాస్త్రవేత్తలు, జూన్ నెలలో జరిగే ఈ చారిత్రాత్మక రెస్క్యూ మిషన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.



# నల్లగొండ జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలపై పోలీస్ పర్యవేక్షణ



- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ
- 24 గంటల నిఘాడీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్త్,
- 600 మందికిపైగా పోలీస్ సిబ్బంది విధుల్లో నియామకం.
- ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు
- .ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- .జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**ప్రజా వాయిస్, నల్గొండ.**నల్లగొండ జిల్లాలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాలు మరియు స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. టీజీఎస్పీ, ఆయుధ విభాగం, సివిల్ పోలీస్ బలగాలతో కలిపి 24 గంటల నిఘా కొనసాగుతోందన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రవేశ,నిష్క్రమణ మార్గాల వద్ద కఠిన తనిఖీలతో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.శనివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, నల్లగొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ఆర్జాలబావి కేంద్రంలో, చిట్యాల, దేవరకొండ, చండూరు మున్సిపాలిటీల లెక్కింపు నల్లగొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో, మిర్యాలగూడ, హాలియా, నందికొండ మున్సిపాలిటీల లెక్కింపు మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరుగనున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక డిఎస్పి ఆధ్వర్యంలో 15 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 40 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బందితో కలిపి సుమారు 600 మందికి పైగా పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించినట్లు వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కౌంటింగ్ కేంద్రాల భద్రతా దృష్ట్యా లోపలికి తీసుకువెళ్లే వస్తువులపై కఠిన పరిమితులు విధించినట్లు తెలిపారు. ఇంకు సీసాలు, పెన్నులు, మార్కర్లు, మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, పర్సులు తదితర అనుమతి లేని వస్తువులు పూర్తిగా నిషేధమని చెప్పారు. ఎన్నికల అధికారుల అనుమతితో గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, అభ్యర్థుల ప్రతినిధులు మాత్రమే లోపలికి అనుమతించబడతారని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేసినట్లు, అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, అనవసర రద్దీ సృష్టించడం అనుమతి లేదని హెచ్చరించారు. అనుమతి లేని వ్యక్తులను కౌంటింగ్ కేంద్రాల పరిధి లోకి అనుమతించరని స్పష్టం చేశారు.కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, భారీ ఊరేగింపులు, బాణాసంచా, ధ్వని వ్యవస్థ వినియోగం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**మిర్యాలగూడ కౌంటింగ్ సెంటర్ లో మాక్ కౌంటింగ్ రిహార్సల్.**

రెండవ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు – 2026కు సంబంధించి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం రేపు (13-02-2026) ఓట్ల లెక్కింపు జరగనుంది. దీనికి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈ రోజు (12-02-2026) మాక్ కౌంటింగ్ రిహార్సల్ నిర్వహించారు.ఈ రిహార్సల్‌లో మాస్టర్లు, లెక్కింపు పర్యవేక్షకులు, లెక్కింపు సహాయకులకు లెక్కింపు ప్రక్రియపై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. తపాలా ఓట్ల కవర్ల వర్గీకరణ, తపాలా ఓట్ల లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ నుండి లెక్కింపు బల్లల వరకు బ్యాలెట్ పెట్టెల తరలింపు, ప్రారంభ లెక్కింపు కేటాయింపు, అంగీకారాలు (ఒకటి, రెండు, మూడు), వివరణాత్మక లెక్కింపు పట్టికల తయారీ, సర్టిఫికేట్ ఒకటి, రెండు జారీ వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.అవంతిపురంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఉన్న కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డిఎస్పి రాజశేఖర్ రాజు,డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస్ మరియు మిర్యాలగూడ పట్టణ పోలీసు అధికారులు మరియు పోలీస్ బృందం పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, లెక్కింపు నిర్వహణ, శాంతియుత వాతావరణంలో ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.మొత్తంగా, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా ప్రశాంతంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు స్పష్టం చేశారు.

## మేడారం మహాజాతర హుండీ లెక్కింపు పూర్తి

- 828 హుండీలతో రూ.13.25 కోట్ల ఆదాయం
- విదేశీ కరెన్సీ, బంగారం, వెండి లతో మొక్కులు చెల్లించిన భక్తులు

**ప్రజా వాయిస్ హనుమకొండ** ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క..సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ బుధవారంతో ముగిసింది.ఫిబ్రవరి 5వ తేదీ నుంచి హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన లెక్కింపులో మొత్తం 828 హుండీలను తెరిచి నగదు, ఆభరణాలను లెక్కించారు.వారం రోజుల పాటు సుమారు 400 మంది సిబ్బంది దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కింపు చేపట్టారు. మొత్తం రూ.13,25,83,269 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీల్లో నగదుతో పాటు విదేశీ కరెన్సీ, రద్దు నోట్లు, బంగారం, వెండి ఆభరణాలు కూడా లభించాయి.గత మహాజాతరలో 540 హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం నమోదవగా, ఈసారి 828 హుండీలు ఏర్పాటు చేసినప్పటికీ దాదాపు సమాన స్థాయిలోనే ఆదాయం రావడం విశేషం. హుండీల సంఖ్య గణనీయంగా పెరిగినా ఆదాయం పెరుగుదల పరిమితంగానే ఉండటం గమనార్హమని అధికారులు పేర్కొన్నారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే మేడారం జాతరలో లక్షలాది మంది పాల్గొనగా, హుండీ ఆదాయం కూడా భారీ స్థాయిలో నమోదవడం దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడనుంది. లభించిన నగదు, ఆభరణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో జమ చేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.a



## రుద్రవరం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

- శిబిరాన్ని గ్రామ సర్పంచ్ షేక్ బాను
- హాజరైన తుంగపాడు పశువైద్యాధికారి డా. చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్

**ప్రజా వాయిస్, మిర్యాలగూడ** మిర్యాలగూడ మండలం రుద్రవరం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 12-02-2026 న ఉచిత పశువైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ షేక్ బాను ప్రారంభించారు.తుంగపాడు పశువైద్యాధికారి డా. చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్ శిబిరానికి హాజరైన పశుపోషకులకు పాడి గేదెలు, ఆవుల్లో సంభవించే గర్భకోశ సంబంధ వ్యాధులు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. దామరచర్ల పశువైద్యాధికారి డా. సందీప్ కుమార్ లాభదాయక పశు యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు.శిబిరంలో మొత్తం 63 పశువులకు చూడి పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల వ్యాధులను గుర్తించి చికిత్స అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిమట జ్యోతి నాగయ్య మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, తుంగపాడు పశువైద్యాధికారి డా. చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్, దామరచర్ల మండలం డా. సందీప్ కుమార్ , తుంగపాడు పశువైద్య సిబ్బంది, ఎల్ ఎస్ ఎ లు నాగేందర్, శ్రీకాంత్, సహాయకుడు నరసయ్య, సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు విజేందర్, ప్రభాకర్, సందీప్, సైదులు తదితరులు పాల్గొన్నారు.గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిర సేవలను వినియోగించుకున్నారు.



## మురుగు కనుమరుగయ్యేదెన్నడు ?

- మర్పల్లి మండలం కల్ ఖోఢ గ్రామంలో పరిస్థితి అధ్వాన్నం
- వ్యాధులు ప్రభలక ముందే పాలకులు,అధికారులు మేల్కోవాలంటున్న ప్రజలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజావాయిస్):** మర్పల్లి మండల పరిధిలోని కల్ ఖోఢ గ్రామంలో గత కొన్నేళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతున్న దుస్థితి ఏర్పడింది. మురుగునీటి కారణంగా పలు కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊర పందులకు ఆవాసంగా మారిన మురుగుతో, దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామం లోని పెద్దమ్మ ఆలయానికి వెళ్లాలంటే ముక్కు మూయాల్సిందే..! మురుగు నీటి సమస్య తీవ్రతరం కావడంతో ఈగలు, దోమల బెడదతో ఆసుపత్రుల పాలు కావాల్సిందేనా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శాపుర్ రోడ్డులో గల వ్యవసాయ పొలాలకు వెళ్లే ప్రజలు నిత్యం ఈ రోడ్డు వెంబడే ప్రయాణం సాగించాల్సివస్తుందని, ప్రజలు వ్యాధుల బారిన పడకముందే పాలకులు అధికారులు మేల్కొని శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.









## అపహరణకు గురైన చిన్నారులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

- ఫోటోలోని చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి కాజిపేట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి

**ప్రజా వాయిస్ హన్మకొండ**( కాజీపేట )గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగింది. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది. అపరహణకు గురై రక్షించబడిన ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, అక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లు యితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 871268122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్పెక్టర్ తెలియజేసారు.

# బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు..!

- కేంద్ర బీజేపీ సర్కార్ వెంటనే వెనక్కి తీసుకోవాలి
- కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో నిరసన

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజావాయిస్)** :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘాల ఐక్య వేదిక వికారాబాద్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో గురువారం సమ్మె నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్ ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మహేందర్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై.గీత,గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజ్, ఆశా వర్కర్లు యూనియన్ నాయకురాళ్లు అనిత, అమృతలు ఈ సమ్మెలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ...... కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం, కార్మికులు పోరాడి ప్రాణాత్యాగాలతో సాధించుకున్న 39 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మారుస్తూ ..బడా పెట్టుబడిదారులకు అనుగుణంగా బడా పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా కార్మిక చట్టాల్లో అనేక మార్పులు చేసిందని, ఇది కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధంగా ఉందని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే కార్మికులు బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు. పని గంటల్ని పెంచకూడదని , మహిళలకు రాత్రి వేళలో డ్యూటీ లు వేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఆశా, అంగన్వాడీ,మున్సిపల్, మెడికల్ అండ్ హెల్త్ కార్మికులకు కనీస వేతనాలు 22 వేల రూపాయలు వరకు పెంచాలని, ఈఎస్ఐ , పీఎఫ్, ఇన్సూరెన్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు ఉచిత విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి ఉచిత సోలార్ విద్యుత్
- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు

ప్రజా వాయిస్ హన్మకొండ (ఆత్మకూర్)నిరుపేదల అందరికీ ఉచితంగా ఇంటింటికి సోలార్ విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో 2000 గృహాలకు ఉచిత సోలార్ విద్యుత్ అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా మొదటి విడతగా 260 గృహాలకు ఎంపిక చేశామని సర్పంచ్ మహేశ్వరి రాజు అన్నారు. అందులో భాగంగా సోలార్ పరికరాలను ఇంటింటికీ ఉచితంగా సర్పంచి లబ్ధిదారులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత సోలార్ ఇంటిపైన ఏర్పాటు చేసుకోవడం వల్ల ఉచితంగా విద్యుత్తును వాడుకోవడంతో పాటు మిగిలిన సోలార్ విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దాని ద్వారా లబ్ధిదారులకు అదనంగా ఆదాయం కూడా వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మొదటి విడతగా పరకాల నియోజకవర్గంలో ఆత్మకూరు మండలానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో అందించినందుకు సర్పంచి పర్వతగిరి మహేశ్వరీ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, వార్డ్ మెంబర్ బయ్య కుమారస్వామి లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రిమాండ్

- ఇద్దరిపై రౌడీషీట్ ఓపెన్, మిగిలిన ముగ్గురితో కలిపి ఫిబ్రవరి 26వరకు రిమాండ్.
- చట్టానికి ఎవరూ అతీతులు కాదని మరోసారి నిరూపించిన మిర్యాలగూడ పోలీసులు

**ప్రజా వాయిస్ మిర్యాలగూడ.**మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ పరిధిలో చోటుచేసుకున్న ఘటనలో చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించడం, ప్రజాస్వామ్య ప్రక్రియను భంగం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన ఘటనతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థితో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు.ఈ ఘటనలో ఎ1 జావీద్, ఎ2 ఖలీద్ లపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ భవిష్యత్తులో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సమాచారం.. అలాగే ఎ3 అహ్మద్, ఎ4 గౌస్ పాషా, ఎ5 సిద్ధిఖి లను మిర్యాలగూడ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఈ నెల 26వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ నల్గొండ జైలుకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారని, కేసుకు సంబంధించి పూర్తి స్థాయి విచారణ కొనసాగుతున్నదని, అవసరమైతే చట్టపరమైన విధానాల ప్రకారం నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకుని విచారణ చేపట్టే అవకాశం ఉందని సమాచారం. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి పునాది అని, దానిని శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత ప్రధాన లక్ష్యమని,చట్టానికి ఎవరూ అతీతులు కాదని, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తోందని ప్రజల ఆకాంక్ష.ప్రజలు కూడా చట్టాన్ని గౌరవిస్తూ, ఎన్నికల సమయంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఇప్పటికే పోలీసు శాఖ పలుమార్లు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.



# కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగుతుంది

- సార్వత్రిక సమ్మెకు హన్మకొండ లో విశేష స్పందన
- ఆటోలో ర్యాలీగా వెళ్లి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే నాయిని



**ప్రజా వాయిస్ హన్మకొండ** కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఎప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని విమర్శిస్తూ వాటి రద్దు కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు హన్మకొండ లో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు వందలాది బైక్‌లతో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ నుంచి వేలాదిమంది కార్మికులు కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ర్యాలీ మొత్తం బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలతో మార్మోగింది. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలుతో ఉద్యోగ భద్రత తగ్గిపోవడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానం విస్తరించడం, కాంట్రాక్ట్ వ్యవస్థ పెరగడం వంటి పరిణామాలు కార్మికుల జీవన భద్రతను దెబ్బతీస్తాయని అన్నారు. సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యాలకు అధిక అధికారాలు ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.కార్మికుల ప్రధాన డిమాండ్లు అయిన 8 గంటల పని దినం అమలు, స్థిర ఉద్యోగాలు కల్పించడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానాన్ని రద్దు చేయడం, కనీస వేతనం రూ.26 వేలుగా చట్టబద్ధంగా అమలు చేయడం, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా వంటి సామాజిక భద్రతా పథకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అంగన్వాడి, ఆశా, మున్సిపల్, యూనివర్సిటీ, ఆటో, భవన నిర్మాణ, మెడికల్ రిప్రజెంటేటివ్స్, మధ్యాహ్న భోజన, హాస్పిటల్ కార్మికులు తదితర రంగాలకు చెందిన వేలాదిమంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులు, రైతులు కలిసి పోరాడుతున్న ఈ ఐక్యత ప్రభుత్వానికి స్పష్టమైన సందేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి ,KUDA చైర్మన్,డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి , CITUC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. చుక్కయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజు గౌడ్, ఐఎఫ్టియు నాయకులు అప్పారావు, రాజేందర్, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి వి.ఎస్. రావు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప తదితర నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్మికులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనోత్సవాలకు గిరిజన శాఖ సహకారం

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకురాలు ఆర్. రమాదేవి మాట్లాడుతూ, ఫిబ్రవరి 17న మంగళవారం జరిగే శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు శాఖ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.జయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు చౌహాన్ గునవంత్ రావ్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ రూపులాల్ నాయక్ సహా కమిటీ నాయకులు, జాతి పెద్దలు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవా లక్ష్మి , జిల్లా కలెక్టర్ కె. హరిత, అజ్మీరా శ్యాంనాయక్, డీసీసీ అధ్యక్షురాలు సుగుణ, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ మార్కెట్ చైర్మన్ ఇరుకుల మంగ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీ మర్యాదలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జయంతి కోసం ప్రభుత్వ నిధుల మంజూరు, సాంప్రదాయ కళాకారుల కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారులు రాథోడ్ అంబాజీ, రాథోడ్ సేసేరావ్, సభ్యులు చౌహాన్ సునీల్, భూపేందర్ పాల్గొన్నారు.

# రెండవ ఆర్డినరీ మునిసిపల్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- భద్రత ఏర్పాట్లను అధికారులతో సమీక్షించిన కలెక్టర్
- కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచన
- పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని ఆదేశాలు



**ప్రజా వాయిస్(వరంగల్) వర్ధన్నపేట:** రెండవ ఆర్డినరీ మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాటు చేసిన టేబుళ్లు, సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, సీసీ కెమెరాల వ్యవస్థ, అభ్యర్థుల ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం లో రేపు ఉదయం ఎన్నికల కౌంటింగ్ 8 గంటలకు మొదలవుతుందనీ, మొత్తం నాలుగు టేబుల్ లు, మూడు రౌండ్స్, నలుగురు రిటర్నింగ్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 100మంది సిబ్బంది పాల్గొనసున్నారనీ ఆమె తెలిపారు.కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ రాంరెడ్డి, వరంగల్ ఆర్డీఓ సుమ, వర్ధన్నపేట సీఐ కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ సాగర్, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## స్ట్రీట్ లైట్లు పనిచేయక అంధకారంలో దోమకొండ

- రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళన
- ప్రమాదాలకు దారితీస్తున్న చీకట్లు

**దోమకొండ, ప్రజావాయిస్** దోమకొండ మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, కాలనీలు రాత్రి వేళల్లో పూర్తిగా చీకట్లో మగ్గుతున్నాయి. స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం తర్వాత ప్రయాణించే వాహనదారులు, మహిళలు, వృద్ధులు భయంతో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.ప్రధాన రోడ్డుపై కొంతదూరం వరకే లైట్లు వెలుగుతుండగా, మిగతా ప్రాంతాలు పూర్తిగా అంధకారంలో కూరుకుపోయాయి. దీంతో చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించేటప్పుడు రహదారి స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.అంతేకాకుండా చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని స్థానికులు వాపోతున్నారు.వెంటనే పనిచేయని స్ట్రీట్ లైట్లను మరమ్మతు చేయాలిముఖ్య కూడళ్లలో అదనపు లైట్లు ఏర్పాటు చేయాలితక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు. ప్రజల భద్రత కోసం స్ట్రీట్ లైట్ల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది.a





## నేడే మున్సిపల్ కౌంటింగ్

- కొన్ని గంటల్లో మునిసిపల్ నేతల భవిత నిర్ణయం
- జిల్లాలో నాలుగు మున్సిపల్ కేంద్రాలలో కౌంటింగ్
- 261 మంది సిబ్బందితో కౌంటింగ్
- కౌంటింగ్ కు మూడు అంచల భద్రత వ్యవస్థ
- స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రజా వాయిస్**/గత నెల రోజులుగా పట్టణాల్లో వేడివేడి రాజకీయం జరగడం బ్యాలెట్ బాక్సులు మున్సిపల్ నేతల భవితవ్యం ఉండడం చివరి కీలక ఘట్టమైన మున్సిపల్ కౌంటింగ్ శుక్రవారం నాడు జిల్లాలోని నాలుగో కేంద్రాలలో జరుగుతుంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ ,బిచ్కుంద పట్టణాలలో మునిసిపల్ ఓట్లను లెక్కించనున్నారు. మొత్తం 261 మంది సూపర్వైజర్లు, అసిస్టెంట్లతో మునిసిపల్ ఓట్లను లెక్కించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ రాజేష్ చంద్ర లు స్వయంగా పర్యవేక్షిస్తూ కౌంటింగ్ ను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. మూడు అంచల భద్రత వ్యవస్థను పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఏ ఏం సి గోదాం భవనంలో మున్సిపల్ ఓట్లను లెక్కిస్తున్నారు.బాన్సువాడ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో మున్సిపల్ ఓట్ల లెక్కిస్తున్నారు. కామారెడ్డి లో 49 వార్డులు, బాన్సువాడలో 19 వార్డులు, ఎల్లారెడ్డి లో 12, బిచ్కుంద లో 12 వార్డుల మున్సిపల్ ఓట్ల లెక్కింపును మొత్తం 261 మంది సూపర్వైజర్లు అసిస్టెంట్లతో కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నారు. 11 గంటల నుండి ఫలితాల వెల్లడి ప్రారంభమవుతుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కిస్తారు. గురువారం నాడు కౌంటింగ్ సిబ్బందికి జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి లోపాలు జరగకుండా మూడు అంచల భద్రత వ్యవస్థను ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగాకలెక్టరేట్ ,అడ్లూరు, గర్గుల్ రోడ్లలో ట్రాఫిక్ మళ్లింపు ,ఆంక్షలు విధించారు.కామారెడ్డి ప్రజలు ట్రాఫిక్ మళ్లింపునకు, ఆంక్షలుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు.కౌంటింగ్ అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాన్సువాడలో ఎల్లారెడ్డిలో బిచ్కుందను ఎలాంటి విజయ విజయోత్సవ ర్యాలీలకు, విజేతలు ఇలాంటి ర్యాలీలు చేపట్టవద్దని, ర్యాలీలకు సభలకు అనుమతులు లేవని జిల్లా ఎస్పీ సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- కేంద్రం కార్మికుల పట్ల కపట ప్రేమ చూపిస్తుంది అన్న హామ్మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మునీశ్వర్
- కార్మికులకోసం ఏర్పాటుచేసిన 44 చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.
- విత్తన, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని క కార్మిక సంఘాల హెచ్చరిక



**నర్సంపేట ప్రజా వాయిస్** చెన్నారావుపేట మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల పిలుపులో రైతు, కార్మిక సంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘాల కోఆర్డినేటర్ పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సివిల్ సప్లై అమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మునేశ్వర్, మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల పట్ల కపట ప్రేమ నటిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని వారు అన్నారు.పోరాడి సాధించుకున్న అనేక లేబర్ కోడ్ చట్టాలను, నాలుగు లేబర్ చట్టాలుగా వ్యవహరించడం పద్ధతి కాదు అని దుయ్యబట్టారు..తక్షణమే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ మొగులోజు శారద మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నూతన ఆర్థిక విధానాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు, నూతనంగా విత్తన, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకపోతే ఐక్య కార్యచరణతో ప్రభుత్వానికి గద్దె దించుతామని హెచ్చరించారు.

# ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడతున్నా నలుగురు మైనర్లతో సహా ఏడుగురు అరెస్టు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజా వాయిస్ హన్మకొండ** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం, సిసి ఎస్ పోలీసులు సంయుక్తం గా కలసి గురువారం అరెస్టు చేసారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ, తండ్రి పేరు రవి, వయస్సు 21,హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రిపేరు లింగయ్య, వయస్సు 27, జైదా రామక▨ష్ణ, తండ్రి పేరు రాజయ్య, వయస్సు 32,జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో నిందితులందరు ఓ ముఠా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదారబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా,సంగెం,హసన్‌పర్తి, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున, హైదారాబాద్ మడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేసారు.

ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల అదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు, దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించిన పోలీసులు, గురువారం ఉదయం గవిచర్ల గ్రామ గుండు సమ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ క▨ష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్

**ప్రజా వాయిస్ హన్మకొండ** నాడు జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నేడు జరిగే జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండడంతో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు ఉదయం 6గంటల నుండి మరుసటి రోజు అనగా 14తారీఖు ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.



# యూరియా అందక రోడ్డు ఎక్కిన రైతులు

- యూరియా యాప్ రద్దు చేయాలని ధర్నా

**నడిగూడెం/ప్రజా వాయిస్:::**యూరియా యాప్ రద్దు చేయాలని రైతులు గురువారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ముందు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.యూరియా పొందేందుకు యాప్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలని కోరారు.సకాలంలో యాప్ లో బుక్ కావడం లేదని రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాంకేతిక సమస్యలు, నెట్వర్క్ సమస్యలతో యూరియా కట్టలు పొందలేకపోతున్నామని, స్లాట్ బుక్ చేసిన సెకండ్ లోనే నో స్టాక్ చూపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేసిన వారిలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గుండు శ్రీను, నక్క సైదులు, జాన్మియా, వందనపు చంద్ర మోహన్, గునుగుంట్ల పోతురాజు, గునుగుంట్ల బుచ్చిరాజు, వట్టి మహేష్, నక్క మహేష్, మెడిసిన మెట్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ "కౌంటింగ్ డౌన్" షురూ

- వికారాబాద్ ఎస్ఏపీ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- పరిసరాల్లో 144 సెక్షన్ అమలు
- అభ్యర్థుల్లో నెలకొన్న గెలుపోటముల టెన్షన్
- సాయంత్రానికల్లా తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**వికారాబాద్ ప్రతినిధి (ప్రజావాయిస్):** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను నేడు శుక్రవారం పారదర్శకంగా, శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వికారాబాద్ పట్టణంలోని ఎస్ ఎ పి కళాశాల నందు కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అధికారులు సూచించారు. అనుమతి ఉన్న సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకే ప్రవేశం ఉంటుంది. వికారాబాద్ మునిసిపాలిటీలో మొత్తం 34 వార్డులుండగా అందులో 2 వార్డు లు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 వార్డులకు సంబంధించి 12 టేబుల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఒక సూపరింటెండెట్, ఇద్దరు అసిస్టెంట్ లు ఒక టేబుల్ కు ముగ్గురు చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది.

కౌంటింగ్ హాలులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేసినట్లు తెలుస్తుంది. అధికారులు ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లు కౌంటింగ్ కేంద్రం లోకి తీసుకెళ్లకుండా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమై, నిర్ణీత దశలవారీగా కొనసాగనుంది. తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ బ్యాకప్ వంటి మౌలిక సదుపాయాలు అధికారులు ఏర్పాటు చేశారు.అభ్యర్థులు వారి ప్రతినిధులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలు సిద్ధంగా



ఉంచారు. కౌంటింగ్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా మరియు మీడియా ద్వారా తెలియజేయనున్నారు.

### అభ్యర్థుల్లో గెలుపోటముల టెన్షన్..

వికారాబాద్ మున్సిపల్ లో వార్డు కౌన్సిలర్ పోటీ చేసిన అభ్యర్థుల్లో గెలుపోటముల టెన్షన్ నెలకొంది.నేడు మధ్యాహ్నం లోగా విజయం ఎవరిని వరించింది అనేది దాదాపుగా ఖరారు కానుంది.అధికార కాంగ్రెస్ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉండగా, అన్ని చోట్ల గట్టి పోటీనిచ్చామనే ధీమాతో బిఆర్ఎస్ పార్టీ ఉంది.కాగా బీజేపీ పార్టీ గతంలో ఒకే స్థానానికి పరిమితం కాగా ఈ సారి ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి నేడు వెలువడే ఫలితాల కోసం నిరీక్షిస్తున్నారు.

# తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

- కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు
- 16 తులాల బంగారం మూడు తులాల వెండి నగదు అపహరణ

**కామారెడ్డి ప్రజావాయిస్/**కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ జరిగింది.జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీ రేఖ నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి ఇంటికి తాళం వేసి తల్లి గారి ఇల్లు అయినా దేవునిపల్లి కి వెళ్లి గురువారం ఉదయం వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోని వస్తువులు చిందర వందర గా ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. బీరువా తెరిచి అందులో ఉన్న 16 తులాల బంగారం, మూడు తులాల వెండి, 3 వేల రూపాయలు దుండగులు చోరీ చేశారు. గత కొన్ని రోజుల నుండి కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్నాయి. గత 60 రోజులుగా జిల్లా కేంద్రంలో తాళం వేసిన ఇళ్లకు కన్నం వేసి భారీ చోరీలకు పాల్పడుతున్నారు. ఇంతవరకు ఆరు చోరీలు జరిగాయి. దుండగులు తాళం వేసిన ఇండ్లకు కన్నం.వేస్తూ లక్షలాది రూపాయలు భారీ ఎత్తున బంగారం చోరీ చేస్తున్నారు.బాధితురాలు పోలీసులకు సమాచారం ఇవ్వగా టౌన్ పోలీసులు స్పెషల్ పోలీసులు ఇంటి పరిసరాలను పరిశీలించారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# విమానాశ్రయాల అభివృద్ధిపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

- లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినా కేంద్ర పౌర విమానయాన శాఖ
- 12 మిలియన్ నుంచి 34 మిలియన్ కు ప్రయాణికుల సామర్థ్యాన్ని పెంచినట్లు కేంద్రం వెల్లడి
- రన్ వే రీసర్ఫేసింగ్, పేవ్ మెంట్ అప్ గ్రేడేషన్, పెరిమిటర్ రోడ్ విస్తరణ పనులకు 42కోట్ల వ్యయం మంజూరు



**ప్రజావాయిస్ వరంగల్ బ్యూరో:** తెలంగాణలో విమానాశ్రయాల మౌలిక వసతుల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా మౌలిక వసతుల పెంపుపై ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది.హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల సామర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 34 మిలియన్‌కు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. కార్గో టెర్మినల్–2, ట్రాన్సిట్ లౌంజ్ ప్రారంభించడంతో పాటు సుమారు రూ.1,325 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపింది. ప్రధాన రహదారి విస్తరణ, బ్రావో టాక్సీవే పొడిగింపు పనులు కొనసాగుతున్నాయని పేర్కొంది. అలాగే బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే రీసర్ఫేసింగ్, పేవ్‌మెంట్ అప్‌గ్రేడేషన్, పెరిమిటర్ రోడ్ విస్తరణ వంటి పనులు పూర్తయ్యాయని, వీటికి రూ.42 కోట్ల వ్యయం చేసినట్లు కేంద్రం అంగీకరించింది.తెలంగాణలో విమాన రాకపోకలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్రం ఇప్పటివరకు దశలవారీ అభివృద్ధి పేరుతో ఆలస్యం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నతో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది. ప్రాంతీయ అనుసంధానం పెంపు కోసం మరిన్ని నిధులు, వేగవంతమైన పనులు అవసరమని, తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు

# విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొండాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి
- సబ్ స్టేషన్ నిర్మాణానికి 2.46 కోట్లతో పనులు పూర్తి

**ప్రజా వాయిస్ నర్సంపేట:** నర్సంపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2.46 కోట్లతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ నేడు ప్రారభించూకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా కొండాపూర్, అసరవెల్లి, మురళీనగర్, గణేశనగర్ లో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని అని అన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,నర్సంపేట విద్యుత్ డీఈఈ తిరుపతి, కన్స్ట్రక్షన్ డీఈఈ హార్జీ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , కొండాపూర్ సర్పంచ్ లలిత సురేష్,ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా సీఎం కప్ క్రీడలు

- రెండవ ఎడిషన్ సీఎం కప్ క్రీడలు ప్రారంభం
- జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజావాయిస్/** కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్–2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు..ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, కామారెడ్డి ఆర్డీవో వీణ, తహసిల్దార్ జనార్ధన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 17 న గీత కార్మికుల నిరాహార దీక్ష కు కల్లుగీత కార్మిక సంఘంమద్దతు

- ఇందిరా పార్క్ వద్దకు గౌడన్నలు అధిక సంఖ్య లో పాల్గొనాలని రాష్ట్ర అధ్యక్షుడు ఏం. వి.రమణ పిలుపు

**ప్రజా వాయిస్ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ఆకేరు వాగు వద్ద ఉన్న తాటివనంలో కె.జి.కె.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకున్నారు ఈ సమావేశంలో ప్రభుత్వం రానున్న ఆర్థిక బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కెటించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్ష కు కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గౌడ్స్ ఐక్యతను నిరూపించాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ పిలుపు మేరకు తరలి రావాలని జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం యాకయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి సట్ల సూరయ్య,కమిటీ డైరెక్టర్స్ కొమ్మటి కుమారస్వామి, బూర సంపత్ గౌడ్,సట్ల నర్సింహులు,మెరుగు రాజారాం, మండల సమ్మయ్య,మడ్డి రాజయ్య గౌడ్,సమ్మెట సమ్మయ్య,బాలగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన కార్మికులు

- 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి
- 40 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను కేంద్రం తీసుకొచ్చింది
- ఆదాని అంబానీ ల లాభం కోసం కొత్త కార్మిక చట్టాలు
- జిల్లా కేంద్రంలో కార్మికుల ర్యాలీలు నిరసనలు ధర్నాలు




**కామారెడ్డి ప్రజావాయిస్/**కామారెడ్డి జిల్లా కేంద్రంలో కదం తొక్కారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 40 కార్మిక హక్కుల స్థానంలో నాలుగు లేబర్ కోడులను బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు ఆదాని, అంబానీ, ఇతర కార్పొరేట్ కంపెనీలకు లాభం కోసమే కొత్త కార్మిక చట్టాలను, 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చారని నిరసించారు. బ్రిటిష్ కాలం నాటి లేబర్ పాలసీలను, వెట్టి చాకిరి పనులను మళ్ళీ బిజెపి తీసుకువస్తుందని వామపక్షాలు ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. కొత్త 4 లేబర్ కోడుల తో కార్మికులకు ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కార్మికులు ప్రజాసంఘాలు భారీ ర్యాలీ ఎక్కడికక్కడ నిరసనలు ఆందోళనలు చేపట్టారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి నిరసనలు ఆందోళనలు చేపట్టారు. అందరికీ కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను నెలనెల వేతనాలు చెల్లించాలన్నారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలన్నారు. కరువు పని పథకం పట్టణాలకు విస్తరించాలన్నారు. ఏడాదికి 200 రోజుల పని కరువు పథకంలో కల్పించాలన్నారు. పరువు పథకంలో రోజుకు 600 రూపాయలు చెల్లించాలన్నారు. 50 ఏళ్ల కార్మికులకు పెన్షన్ పథకం ప్రారంభించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు 55 ఏళ్లు నిండితే నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. అంగన్వాడి సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. సివిల్ సప్లై కార్మికులకు నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆటో కార్మికులకు జీవన భృతి ప్రారంభించాలన్నారు. అసంఘటిత కార్మికులకు కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు పని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజాసంఘాలు వామపక్షాల పార్టీలు డిమాండ్ చేశాయి.

# ప్రజా వాయిస్ లో ప్రచురితమైన

## పాఠశాల శిథిలావస్థ కథనానికి ఎంఈఓ స్పందన

- కలెక్టర్ ఆదేశాలతో 30 రోజుల్లో పూర్తి మరమ్మత్తులతో పాఠశాల సిద్ధం
- మండల విద్యాధికారి రాము
- ప్రజా వాయిస్ కు అభినందనలు తెలిపిన గ్రామస్తులు



**ప్రజా వాయిస్, పెద్దవూర.**పెద్దవూర మండలం పులిచర్ల గ్రామంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల శిథిలావస్థపై ప్రజా వాయిస్ లో ప్రచురితమైన కథనానికి మండల విద్యాధికారి (ఎంఈఓ) రాము తక్షణమే స్పందించారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, పాఠశాల మరమ్మత్తుల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఈ పాఠశాల భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తుల కోసం అంచనా వ్యయం (ఎస్టిమేషన్) సిద్ధం చేసినట్లు ఎంఈఓ రాము తెలిపారు. శిథిలావస్థలో ఉన్న కేంద్ర ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన అన్ని మరమ్మత్తులను 30 రోజుల వ్యవధిలో పూర్తి చేసి, పూర్తిస్థాయిలో విద్యార్థులకు అనుకూలంగా సిద్ధం చేస్తామని ప్రజా వాయిస్ పత్రిక రిపోర్టర్‌కు ఫోన్ ద్వారా స్పష్టం చేశారు.పిల్లల భద్రత, విద్యా వాతావరణం పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజా వాయిస్ కథనాలు పరిపాలనా వ్యవస్థలో స్పందనకు దారి తీస్తున్నాయని స్థానికులు అభినందించారు.

## అధికారులతో నూతన పాస్టర్స్ అసోసియేషన్ ఆత్మీయ భేటీ



**చేవెళ్ల, ప్రజావాయిస్ :** చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికైన సందర్భంగా గురువారం చేవెళ్ల నియోజకవర్గం అధికారులతో ఆత్మీయ భేటీ అయ్యారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ, తహసిల్దార్ ఆర్. కృష్ణయ్య , చేవెళ్ల సీఐ శ్రీధర్ భూపాల్ లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.
నియోజకవర్గం అధ్యక్షుడు డప్పు రమేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యోహాను, కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి ఐజ్జయ్య, కోశాధికారి ఐజాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో పరస్పర సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గానికి అధికారులు శుభాకాంక్షలు చాటారు.

## ప్రయివేట్ పాఠశాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన

- సీఐ జానకీ రామ్ రెడ్డి..



**ప్రజా వాయిస్, జనగామ జిల్లా:** పాలకుర్తి సీఐ జానకీరామ్ రెడ్డి ప్రైవేట్ పాఠశాల బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపడం,అతి వేగం (రాష్ డ్రైవింగ్),నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే తీవ్రమైన పరిణామాల గురించి వివరించారు.అలాగే పాఠశాల పిల్లలను రవాణా చేసే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు,జాగ్రత్తల గురించి స్పష్టంగా తెలియజేశారు.పిల్లల భద్రతే ప్రధాన బాధ్యతగా భావించి కచ్చితంగా అన్ని నియమాలను పాటించాలని డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆయా ప్రయివేట్ పాఠశాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 BNSS అమలు

- ఎలాంటి సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు: ఎస్పీ రోహిత్ రాజు




**ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం :** శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు.డీజేల వినియోగం బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ఠ భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 BNSS అమలులో ఉంటుందని అన్నారు.అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు,లైటర్,ఇంక్ బాటిల్స్,పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య: 65 కోట్ల కార్మికుల హక్కులకు భంగం
- 63వ జాతీయ రహదారిపై కార్మికుల భారీ రాస్తారోకో
- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి



**ప్రజా వాయిస్, శ్రీరాంపూర్ :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం 63వ నంబర్ జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రహదారిపై బైఠాయించారు. దీంతో కొంతసేపు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.
ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని ప్రభుత్వం పాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లుగా విభజించడం ద్వారా దేశంలోని సుమారు 65 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. 12 గంటల పని విధానం అమలు చేయడం, నిర్దిష్ట కాల ఉద్యోగాల పేరుతో శాశ్వత ఉద్యోగాలను తొలగించే విధానాలు కార్మికులను కట్టుబానిసలుగా మార్చే చర్యలని అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను కూడా పరిమితం చేసేలా ఈ కోడ్లు ఉన్నాయని విమర్శించారు. కార్మికుల భద్రత, సంక్షేమం, కనీస వేతనాల విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో స్పష్టమైన తీర్మానం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్, ఏఐఎఫ్టీయూ నేత పోచమల్లు, సాయి కృష్ణారెడ్డి, గుంపుల సారయ్య తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దేవుడినైనా నిలదీసిన భక్త రామదాసు స్ఫూర్తితోనే మన పోరాటం

**సూర్యాపేట బిడ్డ ప్రాణాపాయ స్థితిలోనూ తెలంగాణ తల్లే వారికి గుర్తుకొచ్చింది: భావోద్వేగానికి లోనైన కోదండరాం**
**రాష్ట్రం వచ్చేవరకు పోరాటం.. వచ్చాక అభివృద్ధి కోసం సమరం: జయశంకర్ సార్ స్ఫూర్తితోనే ముందుకు**



**ప్రజా వాయిస్ ఖమ్మం:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల సాధన కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా తెలంగాణ జనసమితి ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, గత పాలకుల వివక్షను ఎండగట్టారు. సమైక్య పాలనలో మన నీళ్లు, నిధులు ఏ విధంగా తరలిపోయాయో, విద్య, ఉద్యోగ రంగాల్లో తెలంగాణ వారికి జరిగిన అన్యాయాలను వివరిస్తూ, ఈ వివక్షకు వ్యతిరేకంగానే ఉద్యమం పుట్టిందని గుర్తు చేశారు.
నేలకొండపల్లి గడ్డకు ఉన్న విశిష్టతను గుర్తు చేస్తూ.. అన్యాయం జరిగితే దేవుడినైనా నిలదీసిన భక్త రామదాసు సంప్రదాయం మనదని కోదండరాం కొనియాడారు. అదే నిలదీసే తత్వంతో తెలంగాణ ఉద్యమంలో పోరాడి ఆత్మగౌరవాన్ని చాటుకున్నామని, నేడు అదే స్ఫూర్తితో అన్యాయాన్ని ఎదిరించాల్సిన అవసరం ఉందన్నారు.
సమావేశంలో కోదండరాం గారు మాట్లాడుతూ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. సూర్యాపేటకు చెందిన ఒక యువతి కన్నీళ్లతో తెలంగాణ కోసం పోరాడమని కోరిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, అమరవీరులు ప్రాణాపాయ స్థితిలో కూడా తమ తల్లులను కూడా గుర్తు చేసుకోలేదని తెలంగాణ తల్లి బాగు కోసమే ఆలోచించారని ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ సార్ నేర్పిన సిద్ధాంతాల ప్రకారం, రాష్ట్రం వచ్చేదాక రాష్ట్రం కోసం, రాష్ట్రం వచ్చాక అభివృద్ధి కోసం పోరాడుతున్నామని తెలిపారు. గతంలో తనకు ఎంపీ సీటు, మంత్రి పదవి అవకాశాలు వచ్చినప్పటికీ, పదవుల కంటే ప్రజా సమస్యలే ముఖ్యమని వాటిని తృణీకరించానని వెల్లడించారు. రైతుల కోసం, మహిళల ఉపాధి కోసం తాను ఇచ్చిన సూచనలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ప్రజల పక్షాన నిలబడటానికి ఈ కొత్త పార్టీని స్థాపించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.
రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మండిపడుతూ, వ్యవసాయ రంగంలో సమూల సంస్కరణలు వస్తేనే



రైతు ఆత్మహత్యలు ఆగుతాయని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల రీ-డిజైన్లు కేవలం కాంట్రాక్టర్ల లాభాల కోసమేనని, వీటి వల్ల భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ఆయన, లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. సమావేశానికి మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడం శుభసూచకమని పేర్కొంటూ, ఓటుకు డబ్బు తీసుకునే సంస్కృతిని విడనాడి, సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం, పల్లె వినయ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిప్పిన సిద్ధులు రాష్ట్ర కమిటీ సభ్యులు, కొత్త రవి రాష్ట్ర యువజన నాయకులు, మాదాసు శ్రీనివాసరావు జిల్లా నాయకులు, గడ్డం సంతోష్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు, పరికపల్లి ఎల్లయ్య ముదిగొండ మండల అధ్యక్షులు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి తిరుమలయాపాలెం మండల అధ్యక్షులు, బీరెల్లి వాసు బోనకల్ అధ్యక్షుడు, మందడి వెంకటేశ్వర్లు నేలకొండపల్లి అధ్యక్షుడు, తీగల రామ పండు తదితరులు పాల్గొన్నారు

## పీఏపల్లి మండలంలో కాంగ్రెస్‌కు భారీ రాజకీయ ఎదురుదెబ్బ

- బిఆర్ఎస్‌లో వందలాది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల చేరిక
- జడ్పీటీసీ–ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**ప్రజా వాయిస్, పీఏపల్లి, దేవరకొండ :** పీఏపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాది సంఖ్యలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ నుంచి వచ్చిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఒక్క రూపాయి అభివృద్ధి నిధులు కూడా విడుదల చేయడం లేదని, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని, ఆరు గ్యారెంటీలను కూడా సరిగా అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. మహిళలు, యువత, రైతులకు ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు.
బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు భరోసాగా నిలిచాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లికి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్లు అందించి సామాజిక భద్రతను బలోపేతం చేశామని చెప్పారు.
కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూవివాదాలకు పరిష్కారం చూపి భూయజమానులకు హక్కులు కల్పించిందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని అన్నారు.
గురువారం పీఏపల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు విష్ణుతో పాటు వార్డు సభ్యులు 200 మంది, అంగడిపేట గ్రామానికి చెందిన 100 మంది, అంగడిపేట తండాకు చెందిన 150 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.
వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని రమావత్ రవీంద్ర కుమార్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, రాజేందర్ రెడ్డి, మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్, తోటకురి పరమేశ్, దేపావాత్ నరేందర్, బొడ్డుపల్లి మహేందర్, గోలి గిరి, ఎర్ర యాదగిరి, వంగాల కృష్ణా రెడ్డి, నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, రమావత్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు కాదు_కార్మికులకు న్యాయం చేయండి
# ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్

- ప్రజలను కాపాడండి_దేశాన్ని రక్షించండి
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్
- కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి
- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్




**ప్రజా వాయిస్, వనపర్తి జిల్లా :** పాన్గల్ మండల కేంద్రంలో గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా లో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన సమ్మె సమావేశం నిర్వహించారు, అనంతరం బస్టాండ్ చౌరస్తా దగ్గరికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు
★ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటయ్య పాల్గొని, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు అయినా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేటు శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది కార్మిక వర్గంపై రైతాంగంపై గ్రామీణ వ్యవసాయ కార్మికులపై భారాలు వేస్తున్నది పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకోవచ్చింది దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నది చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఈ లేబర్ కోడ్ లు తీసుకువచ్చింది 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చాలని చూస్తుంది వేతనాలు నిర్ణయించే పద్ధతిని చర్చల ద్వారా కాకుండా ఏకపక్షంగా నిర్ణయించే పద్ధతిని తీసుకువచ్చింది యూనియన్లలో గుర్తించే విషయంలో అనేక మార్పులు తెచ్చింది ఆయా పరిశ్రమల్లో అడ్వైజరీ బోర్డు తెస్తామని కోడ్ లో పొందుపరిచింది సామాజిక భద్రతపై దాడి చేస్తుంది పిఎఫ్ ఈఎస్ఐ చట్టాల్లో అనేక మార్పులు చేసి యజమానుల దయ దక్షిణాలపై కార్మికులు ఆధారపడేలా చేస్తుంది మహిళలను ప్రమాదకరమైన పనులలో రాత్రి వేళల్లో పని మరి చేయించవద్దని గత చట్టాల్లో ఉన్నప్పటికీ నేడు వాటిని రద్దుచేసి రద్దుచేసి పోలీసులతో సమానంగా రాత్రింబవలు పనిచేయాలని పద్ధతిని తీసుకువచ్చింది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నది కోసం భూములలో లాక్కోవడానికి తెచ్చిన మూడు నల్ల చట్టాలను రైతులు పోరాటం వల్ల ప్రభుత్వం వెనక్కి తీసుకొచ్చినప్పటికీ ఇతర రూపాలలో రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుంది విత్తన చట్టం 2025 ముసాయిదా విద్యుత్తు సవరణ బిల్లు విబిజి రాంజీ చట్టం ఇతర చట్టాలలో ముందుకు తెచ్చింది ఇప్పటికి వ్యవసాయరంగం సంక్షోభంలోనే ఉంది దీని ఫలితంగా జీవనోపాధి కోసం నగరాలకు వలసలు పెరుగుతున్నాయి నేడు జాతీయ వ్యవసాయం మార్కెట్ ముసాయిదా పత్రం ద్వారా రద్దయిన చట్టాలలోని అంశాలను ముందుకు తెస్తూ రైతాంగంపై దాడి చేస్తున్నది స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నది ఈ విధానాల ఫలితంగా ఏటా పదివేల మంది రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి వాటి సవరణకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలని అనే రసాలు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం పెరచెను పెడుతున్నది కార్పొరేటర్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు వివిధ ట్యాక్సీ ల పేరుతో రద్దు చేస్తున్నది ప్రభుత్వం రైతాంగానికి మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడం లేదు అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా గురువారం దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు, కార్మికులు. రైతులు. ఉపాధి కూలీల. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం వాళ్లకి అండగా ఉండి బీజేపీ వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, రేమద్దుల సర్పంచ్ నిరంజన్, రైతు సంఘం నాయకులు భాస్కర్, మల్లేష్, నాయకులు, భీమయ్య, కిన్నె వెంకటయ్య, అంగన్వాడి యూనియన్ నాయకులు శారద. రాధ. మాధవి. వరలక్ష్మి. పద్మ. సరిత. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు. మహేశ్వరి., శ్యామల, రేణుక, ప్రమీల గోవిందమ, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, ఎల్లయ్య రంగస్వామి నాగన్న సుగ్రీవుడు అర్జునయ్య యాదగిరి చందు లాల్య, శాంతయ్య, శాంతమ్మ, ఎల్లమ్మ కృష్ణమ్మ, వివిధ రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు

## వెల్దుర్తిలో వామపక్షాల బంద్‌కు మద్దతుగా భారీ ర్యాలీ

- కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆందోళన
- కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్



**ప్రజా వాయిస్, వెల్దుర్తి, మెదక్ జిల్లా :** కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వామపక్షాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సీపీఎం నాయకులు, కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ సందర్భంగా కొంతసేపు వ్యాపార సంస్థలను మూసివేయించగా, బంద్‌కు మద్దతుగా పలు సంఘాలు పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కార్మిక హక్కులను పరిరక్షించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం మండల అధ్యక్షులు వెంకట్, సాయిలు, లక్ష్మణ్, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు పెంటయ్య, యాదయ్య, సుధాకర్, ఏసు, పోచమ్మ, బాలమణి, నందులక్ష్మి, శోభ, బాలపోచయ్య, నర్సింలు, బాలయ్య, ఎల్లం బాలయ్య, మానేపల్లి జీపీ మధు, యాదగిరి, స్వామి, సత్యనారాయణ, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాల రాస్తున్న బిజెపి విధానాలపై ఉద్యమించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి



**ప్రజా వాయిస్, వనపర్తి జిల్లా:** సిఐటియు, ఏఐకేఎస్, , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పీపనగండ్ల మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి పాత బ్యాంకు ఎదురుగా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడు, గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ★ దేశవ్యాప్తంగా సాత్విక సమ్మె నిర్వహించడం జరుగుతుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, రైతు ,కూలి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాచిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. విద్యుత్ చట్టం సవరణ చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి, సిఐటియుమండల కన్వీనర్ బాలగౌడ్, గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ మహిళా సంఘం జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షురాలు రేణుక, సిఐటియు మండల నాయకులు ఆశన్న, బాలకృష్ణ చారి, రంగస్వామి, రాముడు, రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్, ఈశ్వర్, కెవిపిఎస్ రవి ప్రసాద్, నవీన్, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సుగుణ భాయ్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, హాస్పిటల్స్ సిబ్బంది నాయకురాలు పార్వతమ్మ వివిధ కార్మిక రంగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

- ప్రశాంత వాతావరణంలో లెక్కింపు నిర్వహించాలని ఆదేశం
- భద్రత, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష

**ప్రజా వాయిస్, బెల్లంపల్లి టౌన్, మంచిర్యాల జిల్లా :** బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ప్రాంతంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఈ నెల 13న నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు.
లెక్కింపు టేబుళ్ల అమరిక, సిబ్బంది కూర్చునే ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి త్రాగునీరు, విద్యుత్, ఇతర అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసీల్దార్ కృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ప్రజా వాయిస్ :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొననున్న సిబ్బందికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వారీగా కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. సమయపాలన అత్యంత ముఖ్యమని, సిబ్బంది నిర్ణీత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు హాజరుకావాలని ఆదేశించారు. అన్ని నియమాలను తూచ తప్పకుండా పాటిస్తూ, పారదర్శకంగా వేగవంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు వీరారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పోలింగ్ విజయవంతంగా నిర్వహించినందుకు సిబ్బందిని అభినందించారు. అదే క్రమశిక్షణతో ఓట్ల లెక్కింపును కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

అనంతరం కౌంటింగ్ హాలుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత

## అనుమతి ఉన్నవారికే ప్రవేశం

- జిల్లా ఎస్పీ జానకి షర్మిల
- కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు అంచెల భద్రత



**నిర్మల్ జిల్లా, ప్రజా వాయిస్ :** నిర్మల్ లో శుక్రవారం నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆమె అన్నారు.

ఈ సందర్భంగా బుధవారం కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్, బారికేడింగ్, ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది ప్రవేశంపై పాటించాల్సిన విధి విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసి, అనుమతి పత్రాలు ఉన్న సిబ్బంది మరియు ప్రతినిధులను మాత్రమే లోపలికి అనుమతిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు, గస్తీ బలగాల మోహరింపు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో భైంసా, నిర్మల్ ఏఎస్పీలు రాజేష్ మీన, సాయి కిరణ్ , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు ఉన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకుందాం

- కార్మికులకు వ్యతిరేకంగా వివరిస్తున్న బిజెపి ప్రభుత్వం
- కార్మికులతో పెట్టుకుంటే బిజెపి పార్టీ అంతం చేస్తామన్నారు



**ప్రజా వాయిస్ తలకొండపల్లి మండల్ :** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు సిఐటియు నాయకులు పి నరసింహ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో, అమాలి సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆశ వర్కర్ల సంఘం, మధ్యాహ్నం భోజనం సంగం,గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం,ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ హైస్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మరియు బస్టాండ్ వరకు జరిగింది, ఈ సమ్మెకు మద్దతుగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న, కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె నాలుగు లేబర్ కోట్స్ వ్యతిరేకిస్తూ కార్మికులు ఇచ్చిన సమ్మెలో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తెచ్చి కార్మికుల వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి,ని ,పేదల ప్రభుత్వం కాదు కార్పొరేటు కంపెనీలకు ప్రభుత్వమని, ఖనిజ సంపద దోశ పెడుతున్న,ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపుని స్తూ పనిగంటలు పెంచిన ప్రభుత్వమని 8. గంటల పని దినం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను అరిస్తూ వేస్తున్న ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని మరియు 12 గంటల పని విధానాన్ని తెస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు వ్యతిరేకించాలని విద్యుత్తు సవరణ బిల్లును వ్యతిరేకించాలి కోటి మంది సంఘటిత కార్మికులకు, కనీస వేతనం 26000 ఇవ్వాలని ,ఇ ఎస్ఐ ,పీఎఫ్ ,సౌకర్యం కల్పించాలని ,కార్మిక రక్షణ చట్టం తేవాలని, ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము చెన్నయ్య, సిఐటియు నాయకులు కావాలి సాయిలు ,ఆశా వర్కర్ల సంగం తలకొండపల్లి,నిర్మల ,శిరీష, మరియు గట్టు ఇప్పలపల్లి ఆశ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు ,కవిత ,సుజాత, మరియు అమాలి కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు లక్ష్మయ్య, కార్యదర్శి రమేషు, మల్లయ్య, యాదయ్య, మధ్యాహ్నం భోజనం సంగం రమాదేవి ,అధ్యక్షులు మంజుల కార్యదర్శి, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజమౌళి లక్ష్మయ్య ,కుమార్, రమేష్ మల్లేష్ ,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలకు కేరాఫ్ అడ్రస్ జగ్గారెడ్డి...

- తెలంగాణ ఉద్యమం మొదలుకొని.. మున్సిపల్ ఎన్నికల వరకు
- ప్రభుత్వ అధికారులను సైతం అవమానించేలా వ్యాఖ్యలు..
- సంగారెడ్డి కు వస్తే నీ అంత చూస్తా అని గతంలో కేసీఆర్ కు హెచ్చరిక..
- జిల్లా మంత్రి హరీష్ రావు పై కూడా అరేయ్... మంత్రి చూస్తా నీ సంగతి...
- ఇక ఇంకా సిఐని నీతా తుపాకీ ఉంది దమ్మెంటే రారా...
- జగ్గారెడ్డి వ్యాఖ్యలను సీరియస్గా తీసుకున్న ఎన్నికల కమిషన్.,
- జగ్గారెడ్డి పై సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



**సంగారెడ్డి ప్రజా వాయిస్ :** ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో జగ్గారెడ్డి అంటే తెలియని వ్యక్తులు ఉండరు... అదే స్థాయిలో వివాదాల్లో ఉన్న వ్యక్తుల్లో మొదటి వ్యక్తి కూడా జగ్గారెడ్డి... దానికి నిదర్శనం మున్సిపల్ ఎన్నికల సందర్భంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యవహరించిన తీరు ఎన్నికల కమిషన్ స్పందించి కేసులు నమోదు చేసే స్థాయికి చేరింది. ఆయన ఇప్పుడే కాదు సమైక్య ఆంధ్ర ఉద్యమ సమయం నుంచి ( తెలంగాణ, ఆంధ్ర) సందర్భంలో కూడా ప్రత్యేక తెలంగాణను సమైక్యవాదాన్ని వ్యతిరేకిస్తూ జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా సమైక్యవాదాన్ని బలపరిచారు. దీంతో జాతీయ కాంగ్రెస్ కమిటీలో జగ్గారెడ్డి పై కేంద్ర కమిటీ దృష్టి పెట్టింది. కానీ ఉద్యమ సమయంలో... ఉద్యమ పరిస్థితి. అనంతరం ఏర్పడిన రాజకీయ పరిణామాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో జగ్గారెడ్డి రాజకీయ భవిష్యత్తు ఏమిటి అనేది తెలంగాణలోని కాదు ప్రధాన వారి అనుచరులు కూడా నెలకొంది. ఎప్పుడు మీడియాలో తనదే పిగ్ బ్రేకింగ్ వార్తలు ఉండాలని భావించే జగ్గారెడ్డి ఏదో వివాహకమైన వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఫిరాలకు వెళ్తే సదాశివపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రస్తుత ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయులు ఆర్ సత్యనారాయణ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరేందుకు అంగీకరించి స్వయంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ ను సదాశివపేట పట్టణానికి ఆహ్వానించారు. ఈ నేపధ్యంలో పార్టీ అధ్యక్షులు కె. చంద్రశేఖర రావు సదాశివపేటకు వచ్చే క్రమంలో అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి ఆయన రాకను అడ్డుకునేందుకు గణేష్ గడ్డ వద్ద జాతీయ రహదారిపై వాహనాన్ని దహనం చేస్తూ ఉద్రిక్త పరిస్థితిని నెలకొల్పాడు. అయినా కెసిఆర్ రాక ఆగలేదు... చింత ప్రభాకర్ టిఆర్ఎస్ లో చేరిక యద విధిగా కొనసాగింది. అప్పట్లో పరిస్థితులు ఎలా ఉన్నా చింత ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఓడిపోయిన ఆయన చెరికతో పాటు కెసిఆర్ ను అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రయత్నం మాత్రం విఫలం అయిందని చెప్పవచ్చు. అనంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితుల అదృష్ట ఎమ్మెల్యేగా ఓడిపోయిన జిల్లాకు ఇన్చార్జి ఉన్న మంత్రి హరీష్ రావు జగ్గారెడ్డి పై కస్తో జిల్లాను, ప్రత్యేకంగా సంగారెడ్డి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పుడు వెళ్ళండి విధంగా 2,800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా స్థానికంగా ఎమ్మెల్యే లేకపోయినా జిల్లా కేంద్రానికి ఏదో ఒకటి చేయాలి అన్న ఉద్దేశంతో కొండాపూర్ టూరిజం కేంద్రానికి రెండు కోట్లు, మంజీరా బ్యారేజ్ ( కల్ప గురు ) రెండు కోట్లు నిధులు కేటాయించేలా అప్పట్లో మంత్రి హరీష్ చలోచూపి నిధులు మంజూరు చేశారు. ఇదంతా పక్కన పెడితే ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చినందున ఎలాగైనా ఎన్నికల గొడవలు సృష్టించాలని జగ్గారెడ్డి, వారి అనుచరులు ప్రయత్నించారని స్పష్టమవుతుంది. దేశంలో ఎక్కడైనా అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే ఎన్నికల అధికారులతో పాటు జిల్లా అధికారులు తమ సూచనలు మేరికే పని చేయాలని అనేది ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే సూచనలు ఇస్తారు. అలాంటి సందర్భంలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ప్రత్యక్ష బిఆర్ఎస్ పార్టీకి పోలీసులు ఎలా సహకరిస్తారు అనేది ప్రశ్నార్థకం. ఏకంగా ఒక మాజీ ఎమ్మెల్యే అయి ఉండి శాంతి భద్రతలను కాపాడే సిఐ స్థాయి అధికార్ని అరిసెయ్ దమ్మెంటే బయటికి రారా అంటూ బెదిరించడం ఎంత వరకు సమంజసం... ఇది పుట్ట విరుద్ధం... ఈ విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని పరిణంలోకి తీసుకుంటే జగ్గారెడ్డి పై ఇప్పటికే నాన్బెయిలబుల్ కేసులు నమోదు కావాల్సి ఉంది. కానీ అది ఎక్కడ జరగలేదు. ఈ వ్యవహారం ఇలా ఉంటే మంత్రి హరీష్ రావు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో దగ్గర చేసిన అవినీతి పై మీడియా ముఖంగా ఆర్పున చేస్తే అరే హరీష్ రావు నీ సంగతి సిద్దిపేటలో చూపిస్తా అంటూ వ్యాకరించిన సందర్భాలు కూడా కోకొల్లు. తాజాగా ఏర్పడిన ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో A1గా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, A-2 కౌన్సిలర్ ఫోన్ తీసేసిన అడ్డు పై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

**ప్రతిపక్షాలనే కాదు**

**సొంత పార్టీ నేతలపై తీవ్రప్రజాల.....**

జగ్గారెడ్డి తాను ఎలాగూ ఓడిపోయాను... రాహుల్ గాంధీ పేరుతో రాష్ట్రంలో పేరు సంపాదించుకోవాలను కుంటున్నాడు... అందుకే ప్రత్యక్ష పార్టీలపై విమర్శలే కాదు స్వంత పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, జనరేట్ తో పాటు మరికొన్ని పేర్లు బయటపడ్డాయి. ఈ సందర్భంలో సాక్షాత్తు జగ్గారెడ్డి గాంధీభవంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తాను సీనియర్ను... పార్టీ కోసం పని చేశా... ఇప్పటివరకు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఉన్న.. నాకంటే తర్వాత వచ్చిన రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి అభ్యర్థి ఇలా ప్రకటిస్తారు అంటూ అధిష్టానాన్ని ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎవరు.. రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే పార్టీ మారి వచ్చినాడు.. వాళ్లకి ఎలా సీఎం పదవి ఇస్తారు.... తాను కూడా సీఎం పదవి రేస్ లో ఉన్న.. అంటూ తీవ్ర పదజాలంతో పార్టీ సీనియర్లను అవమానించేలా వ్యాఖ్యానించాడు. దీనికి ప్రధాన కారణం ఆయనకు అనుకూలంగా కొంత మంది మీడియా వ్యక్తులను దగ్గర పెట్టుకొని తనకు అవకాశం వచ్చేలా వ్యవహరించాడు కానీ అధిష్టానం బెడిసి కొట్టింది. చివరకు సీఎం ఎవరు కావాలో వారే అయ్యారు., సంగారెడ్డి మున్సిపల్ కాదు.. సదాశివపేట పట్టణ మున్సిపల్ లో కూడా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అధికారం కు వచ్చే అవకాశం లేదని చెప్పవచ్చు.

# ఊరి అభివృద్దే ఆయన ఊపిరి

- పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు
- రైతులకు రుణమాపీ, రైతు భరోసా
- గ్రామం లో అడుగడుగునా, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు
- అబ్బుర పరుస్తున్న దేపల్లె గ్రామ యువకుడి నిర్ణయం



**జడ్చర్ల, ప్రజా వాయిస్ :** సొంత ఊరు కోసం కొంత సేవ చేయాలన్న ఉద్దేశంతో ఆ యువకుడు ముందుకు కదులుతున్నాడు. గ్రామంలో ఏ చిన్న పని మొదలుకొని ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు సాగుతూ గత రెండు సంవత్సరాల కాలంలో పదవి ఉన్నా లేకున్నా గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు పేదవారికి ఆసుపత్రిలో ఖర్చు, చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చు,వివాహ సమయంలో తన వంతు సహాయంగా ఎంతో కొంత ఆర్థిక సహాయం, గ్రామంలో సాంప్రదాయ పండుగలకు చేదోడు వాదోడుగా ఉంటు.. నేనున్నానంటూ ముందుకు సాగుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యార్థులను మట్టి కనిపిస్తూ అఖండ విజయం సాధించి అందరివాడిగా మననలు పొంది తన భార్యను దేపల్లె గ్రామ సర్పంచ్ గా గెలిపించి తను మాత్రం అందరిలో ఒకడిగా మిగిలి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు ఆయనే దేపల్లె వెంకటేష్ గౌడ్ ఎవరో ఆయన ఏమిట కథ అంటే. పాలమూరు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నవాబ్ పేట మండలా కేంద్రానికి దూరంగా విసిరేసినట్టుగా ఉండే దేపల్లె గ్రామం మొన్నటిదాకా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. గతంలో పనిచేసిన సర్పంచ్ లకు అప్పటి ఎమ్మెల్యేలు అంతంత మాత్రమే సహకారం అందించడంతో వారు గ్రామాన్ని పెద్దగా అభివృద్ధి చేయలేకపోయారు. కానీ పట్టువదలని విక్రమార్కుడు లా గ్రామ కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ గౌడ్ గ్రామ పరిస్థితి చూసి చలించిన ఆయన ప్రస్తుత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గెలుపు కోసం కీలకంగా పని చేశాడు. ఆయన గెలిచిన నాటి నుండి ఎమ్మెల్యే సోదరుడు దుష్యంత్ రెడ్డి కి గ్రామ పరిస్థితులను వివరించడంతో వారు వెంటనే గ్రామానికి సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు నిర్మించేందుకు భారీగా నిధులు కేటాయించాడు దీనితో గ్రామంలో అడుగడుగున సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేశారు, దీంతో గ్రామం కొత్త రూపు రేఖలు సంతరించుకుంది. రైతుల కోసం... గ్రామంలో ఉన్న పేద రైతులు ఇబ్బందులు రాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన రుణమాఫీ జాబితాలో గ్రామాన్ని చేర్పించి ఏకకాలంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ చేయించారు అలాగే రైతు భరోసాలో భాగంగా ప్రభుత్వం నుండి నిధులు రైతుల అకౌంట్లో జమ చేయించారు. ఈ నిర్ణయం వల్ల పేద రైతులకు పెద్ద ఉపశమనం కలిగింది.

**పేదలకు గూడు ఇవ్వాలన్న సంకల్పంతో...**

గ్రామంలో రైతుల బాధలు తీర్చిన వెంకటేష్ గౌడ్ అంతటితో ఆగకుండా మరోసారి ఎమ్మెల్యే సోదరులను కలిసి తనకు ఆదర్శ గ్రామం కింద ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరడంతో వెంటనే స్పందించిన జనంపల్లి సోదరులు దేపల్లె గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేశారు. గ్రామంలోని 97 మందిని పేదలుగా గుర్తించి వారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అర్హత పత్రాలను అందజేశారు, ఈ పత్రాలు అందుకున్న లబ్ధిదారులతో వెంకటేష్ గౌడ్ సమావేశమై ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి సకాలంలో నిర్మించుకోవాలని కోరడంతో ఆయన సూచన మేరకు లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణం చివరి దశకు చేరుకున్నాయి. అలాగే ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇప్పించారు. ఆ స్థలాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జిహెచ్ఎంసి నిధులతో**

ఇటీవల దేపల్లె గ్రామం గ్రేటర్ హైదరాబాద్ లోకి వెళ్లడంతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు దుష్యంత్ రెడ్డి సహకారంతో సుమారు రూ 3.50 కోట్లతో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు త్వరలో నిధులు మంజూరు అవుతాయని వెంకటేష్ గౌడ్ గురువారం తెలిపారు.

**వీధిలైట్లకు ప్రాధాన్యత**

గ్రామంలో పలుచోట్ల వీధిలైట్లు లేకపోవడంతో గ్రామస్తులు రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రణవి వెంకటేష్ గౌడ్ గ్రామంలో అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించి వీధిలైట్లు అమరుస్తున్నారు. దీనితో రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంది, అలాగే వేసవి ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహాన్ని తీర్చేందుకు అవసరమైన చోట బోరుబావులు తొవ్విస్తానని సర్పంచ్ ప్రణవి వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## నిర్మల్ జిల్లా లో కాంగ్రెస్, బిజెపి మధ్య నువ్వా నేనా?

- నేడు వెలువడనున్న ఫలితాలతో అభ్యర్థుల భవితవ్యం




**నిర్మల్, ప్రజా వాయిస్ :** నిర్మల్ జిల్లాలో 42 వార్డుల్లో 65.47, ఖానాపూర్ నియోజకవర్గం 12 వార్డుల్లో 74.83, భైంసా నియోజకవర్గ 26 వార్డులకు 62.67 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లావ్యాప్తంగా 65.60 శాతంతో పోలింగ్ నమోదు అయిందని అధికారులు తెలిపారు. అయితే నిర్మల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బిజెపి కావడంతో అధికార పార్టీ కాంగ్రెస్ మధ్య పోరా హోరి గా ప్రచారం చేశారు. కొన్ని వార్డుల్లో ఎంఐఎం పార్టీ బలంగా ఉండడంతో వీరి సాయంతో కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ గా చేపడతామని ధీమ వ్యక్తం చేశారు. అలాగే ఖానాపూర్ లో కాంగ్రెస్ , బిఆర్ఎస్ మధ్య పోటీ నెలకొంది. భైంసా లో గతంలో నుండి మొన్నటి వరకు ఎంఐఎం పార్టీ వారే గెలుపు పొందుతూనే ఉన్నారు. ఈసారి కాంగ్రెస్, బిజెపి తమ గెలుపు ధీమ వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి వారే వార్డులవారీగా లెక్కలు వేసుకుంటున్నారు. ముందు జాగ్రత్తగా గెలుపొందే అభ్యర్థులు జారిపోకుండా క్యాంపులకు తరలిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఫలితాలు వెలువడే దాకా ఏ పార్టీ అభ్యర్థుల వారు ఎటువైపు మొగ్గు చూపుతారో చూడాలి మరి.

## పడకల్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

- ప్రజలకు మొదటి గ్రామ సభలోనే వరాలు ప్రకటించిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి,
- ఆనందం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**ప్రజా వాయిస్ తలకొండపల్లి మండల్ :** రంగా రెడ్డి జిల్లా,తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామపంచాయతీ ఆవరణ లో జరుగుతున్నటువంటి మొదటి గ్రామ సభ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ సభలో తీర్మానం చేసి గ్రామ ప్రజలకు 5 సంవత్సరాలు ఇంటి ట్యాక్స్ ,నల్ల బిల్ కట్టవలసిన పనిలేదని గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి, అన్నారు. తన సొంత డబ్బులతో, ఇంటి ట్యాక్స్,నల్లబిల్ కడుతము, అని 1,50,000-00 ఒక లక్ష యాభై వేలు చెక్కును మండల పంచాయతీ రాజ్ అధికారి లక్పతి నాయక్, గ్రామపంచాయతీ సెక్రెటరీ మంద కుమార్ కి గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి. ఉప సర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్ వార్డు సభ్యులు జోగు విజయ్, జిల్లెల్ల సువాసిని,లట్టుపల్లి వసంత రంగారెడ్డి,అబ్దుల్ వాజిద్, బురిగళ్ళ రాధిక రమేష్, బండగాళ్ల చెందు, చెవిటి విమలమ్మ, జనిగే నర్సింహ, చెవిటి విజయ్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఎంతో సంతోషించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం




**నిర్మల్ జిల్లా, ప్రజా వాయిస్ :** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 20న ఖానాపూర్లో జరగనున్న జయంతి కార్యక్రమాల నిర్వహణపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుధ్యం తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రాంగణంలో అంబులెన్స్తో పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి తగిన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు వాహనాల పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతా దృష్ట్యా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో రత్న కళ్యాణి, డి టి డి ఓ అంబాజీ, ఇతర అధికారులు, ఉత్సవ సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ గైర్హాజరు?

- వారం రోజులుగా ప్రిన్సిపల్ కుర్చీ ఖాళీగా దర్శనం
- బాధ్యతలు ఇంచార్జ్‌లకు అప్పగింపు
- పదో తరగతి పరీక్షల ముందు నిర్లక్ష్యం
- ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్

**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మోడల్ స్కూల్‌లో గత వారం రోజులుగా ప్రిన్సిపల్ గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. పాఠశాల నిర్వహణ బాధ్యతలను ఇంచార్జ్‌లకు అప్పగించి ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో లేకపోవడం విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల నిర్వహణ, తరగతుల పర్యవేక్షణ, అకాడమిక్ ప్రణాళికల అమలులో లోపాలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి.



## తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఎన్నికల సందడి




**సంగారెడ్డి ప్రజా వాయిస్ :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యధిక కార్పొరేషన్లతో పాటు మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో బయటపడడంతో వచ్చే నెలలోనే మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా, మండల పరిషత్ ఎన్నికలను మార్చి నెలలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. మునిసిపల్ ఎన్నికల ఫలితాలు తమ అంచనాలకు అనుగుణంగా వస్తే అదే ఊపులో పరిషత్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

**మునిసిపల్ ఫలితాలపై ఆధారపడి నిర్ణయం...**

ప్రస్తుతం జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల ఫలితాలు అనుకూలంగా ఉంటే రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉన్న వేళనే పరిషత్ ఎన్నికలను నిర్వహించడంతో గెలుపుకు దోహదం చేస్తుందని అధికార పార్టీ అంచనా వేస్తోంది. రేపటి ఫలితాల అనంతరం ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

**కేంద్ర నిధుల కోల్పోయే ప్రమాదం...**

మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిషత్ ఎన్నికలు జరగకపోతే జిల్లా, మండల పరిషత్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.450 కోట్ల నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని సమాచారం. ఈ నిధులు మురిగిపోకుండా ఉండేందుకు ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**మార్చి తొలి వారంలోనే షెడ్యూల్?**

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం మార్చి నెలలో ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. అనుకూలంగా 80 శాతం తమకు అనుకూలంగా ఉన్న వేళనే పరిషత్ ఎన్నికలను నిర్వహించడం గెలుపుకు దోహదం చేస్తుందని అధికార పార్టీ అంచనా వేస్తోంది.
రేపటి ఫలితాల అనంతరం ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలను తిప్పికొట్టాలి

- ఐక్య పోరాటాల ద్వారానే లేబర్ కోడ్ లను వెనక్కి కొట్టాలి
- 12 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది
- కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.
- లేనియెడల బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదు.
- సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్
- ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్



**ప్రజా వాయిస్, జనగామ జిల్లా :** కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని తద్వారనే 4 లేబర్ కోడ్ లను వెనక్కు కొట్టగలమని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ఐఎన్టియుసి జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ లు పిలుపునిచ్చారు. గురువారం రోజున కార్మిక సంఘాల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు బిఆర్టియు, ఐఎన్టియుసి వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల కేంద్ర కమిటీల పిలుపులో భాగంగా జనగామ రైల్వే స్టేషన్ నుండి ప్రెస్టిన్ గ్రౌండ్ వరకు వందలాదిమంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు వేముల నరసింగం అంగన్వాడీ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కార్యదర్శి బైరగోని అంజమ్ ఐఎన్టియుసి ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజమణి బిఆర్టియు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కోమల్ల ఎల్లమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సి ఐ టి యు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 12 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ అదాని వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుంది. అత్యంత ప్రమాదకరమైన కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను అమలు, విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు వి బి జి రామ్ జి చట్టం భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులను అనుమతి. అనురంగంలోనికి ప్రైవేటు కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేసిందన్నారు. వీటికి వ్యతిరేకంగా .29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను తీసుకువచ్చిందన్నారు, నాలుగు కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పనిచేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వా అనుమతి తప్పనిసరి. మార్చిన కోడ్ ల వల్ల ఆ సంఖ్యను 300కు పెంచారు. 300కు లోపు కార్మికులు పనిచేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు. కార్మికులు సమ్మె చేసే హక్కును యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును ప్రశ్నార్ధకం చేస్తూ పర్మనెంట్ అనే విధానం లేకుండా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్ అనే విధానం తీసుకువచ్చి పని భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు.అదే విధంగా చికాకో నగరంలో 18 గంటల పనిని పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పోరాడి ఎనిమిది గంటల పనినీ సాధించుకుంటే ఇప్పుడు మోడీ ప్రభుత్వం 12 నుండి 16 గంటలకు పెంచి కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాలు తీసుకొస్తున్నదని విమర్శించారు. వెంటనే తీసుకొచ్చిన కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మా శ్రీదేవి సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తోటగోని రాధా బి ఆర్ టి యూ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి అరుణ సి ఐ టి యు అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రబెల్లి సంతోష, జిల్లా సహాయ కార్యదర్శి దడిగె పద్మ, అంగన్వాడి యూనియన్ టీఎన్జీవోస్ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు స్వరూప రాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి ఉపేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమా ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి టి మేరియా ఉమారాణి స్వప్న స్వరూప రమాదేవి పద్మ రేణుక సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు కచ్చి గళ్ళ వెంకటేష్ గంగరబోయిన మల్లేష్ రాజ్ హమాలి యూనియన్ నాయకులు సోమన్న నరేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



### మానసిక శారీరక వేధింపులు తట్టుకోలేక
## వ్యక్తి ఆత్మ హత్య

- కుమారుని మరణానికి కారణమైన వ్యక్తిపై తండ్రి ఫిర్యాదు



**ప్రజా వాయిస్ కొండమల్లేపల్లి :** మండలం ఫిబ్రవరి 12 పన్ని తండ గ్రామానికి చెందిన రామావత్ రాజేష్ తండ్రి రామకోటి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు 10.2. 2.26. రోజున ఉదయం 10 గంటల సమయంలో కేశ్య తండా గ్రామానికి చెందిన రామావత్ తిరుపతి తండ్రి లక్ పతి పన్ని తండా కు చెందిన రాజేష్ తో మాట్లాడే పని ఉన్నది అని పిలిపించుకొని ఇరువురు కలిసి మద్యం సేవించి గతంలో జరిగిన గొడవలను దృష్టిలో ఉంచుకొని కుట్ర పూర్తిగా అతను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించగా రామవతు రాజేష్ అదేరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో గడ్డి మందు తాగాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని మహోనియా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 4 30 నిమిషాలకు మృతి చెందాడు తన కుమారుడి మరణానికి కారణమైన రామావత్ తిరుపతి తండ్రి లక్పతి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం అయినది

## అవినీతి అధికారుల కనుసన్నలోనే కబ్జాలు

- హైవే అక్రమ నిర్మాణాలు జరిగిన నోరు మెదపని ప్రభుత్వ అధికారులు...
- ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పొతే మాకేంటి అన్నట్టు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు....
- యదేచ్ఛగా దుకాణం ఏర్పాటు చేస్తున్న వైనం...



**ప్రజా వాయిస్ బూర్గుంపాడు :** బూర్గుంపాడు మండలం, ఏజెన్సీ ప్రాంతమైన సారపాక నేషనల్ హైవే ను ఇప్పటికే చాలా మంది ఆక్రమించి భవనాలు, దుకాణాలు ఏర్పాటు చేసుకోని వారి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తు ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు . ఈ రకంగా దుకాణాలు నేషనల్ హైవే మీదికి రావడం వల్ల భారీ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతుంది. వీటిని ఆర్ అండ్ బి పంచాయతీ అధికారులు తొలగించకపోగా, నూతనంగా సారపాక బ్రిడ్జి సమీపంలో నేషనల్ హైవే రహదారిని ఆక్రమించి వ్యాపారం నిమిత్తం ఓ ఐరన్ కంటేనార్ ఏర్పాటు చేసి దుకాణం ఏర్పాటు చేయడం జరుగుతున్నా, ఆర్ అండ్ బి అధికారులు పంచాయతీ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సారపాక ఏజెన్సీ ప్రాంతంలో ఇట్టి అక్రమ నిర్మాణాలు మొత్తం అధికారుల సహాయ, సహకారాలతోనే నడుస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. నేషనల్ హైవేను కబ్జా చేస్తూ, దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని ఆర్ అండ్ బి, సారపాక పంచాయతీ అధికారులకు సమాచారం అందించిన గాని మాకేమీ సంబంధం లేదని అంతుపొంతు లేని సమాధానం చెప్పడంతో ఈ వ్యవహారం అంతా వారి కనుసన్నలోనే జరుగుతుందనే వాదనలు బలంగానే వినపడుతున్నాయి. మరోవైపు, సారపాక నుండి భద్రాచలం వైపుకు నిత్యం భారీ వాహనాలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు మీద వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారి రొద్దిగా ఉండడం ఈ దుకాణం ఏర్పాటు చేయడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో..? అని వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా, సారపాక ప్రాంతంలో నేషనల్ హైవే రహదారి పై ఏర్పాటు చేస్తున్న ఈ దుకాణాన్ని అధికారులు అక్కడి నుండి తొలగించాలని ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో 13 వ తేదిన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఉన్నందున దారి మళ్లింపు

- బెల్లంపల్లి 1 టౌన్ సీఐ శ్రీనివాస రావు



**ప్రజా వాయిస్, బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణ ప్రజలందరికీ ముఖ్య గమనిక తేదీ 13/02/2026 రోజున బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్నందున బెల్లంపల్లి పట్టణంలో కాంటా చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు గల దారిని మూసి వేయడం జరుగుతుంది. కావున బెల్లంపల్లి కొత్త బస్టాండ్ నుండి మంచిర్యాల వైపు వెళ్లే ప్రజలు గమనించి ఈ ఒక్కరోజు కొత్త బస్టాండ్ నుండి పంచముఖి హనుమాన్ విగ్రహం మీదుగా కాల్టెక్స్ ఫ్లైఓవర్ గుండా మంచిర్యాల వైపు వెళ్ళగలరు. కాంటా చౌరస్తా నుండి ఆసిఫాబాద్ ఐబి తాండూర్ వైపు వెళ్ళు ప్రజలు కాల్టెక్స్ ఫ్లైఓవర్ నుండి పంచముఖి హనుమాన్ విగ్రహం గుండా ఆసిఫాబాద్ ఐబి తాండూర్ వైపు వెళ్ళు ప్రజలు కాల్టెక్స్ ఫ్లైఓవర్ గుండా పంచముఖ హనుమాన్ విగ్రహం గుండా ఐబి తాండూర్ వైపు వెళ్ళగలరు. ఇట్టి నిబంధన తేదీ 13/02/2026 రోజున ఉదయం 6 గంటల నుండి కౌంటింగ్ ముగిసే వరకు అమలవుతుంది. రేపు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున కాంటా చౌరస్తా నుండి ఆర్టీసీ కొత్త బస్టాండ్ వరకు గల షాప్స్ అన్ని బందు చేసి పోలీసు వారికి సహకరించగలరని తెలిపారు.

## అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే...

- ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం
- సంగారెడ్డి జిల్లాలో 11 కౌంటింగ్ కేంద్రాలు
- 93 మంది రిటర్నింగ్ అధికారులు... 250 వార్డులు
- 350 టేబుల్స్... 341 806 మంది ఓటర్లు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు




**సంగారెడ్డి ప్రజా వాయిస్ :** ఇంతకాలం ఎదురుచూసిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. ఇందుకోసం శుక్రవారం అధికారులు ఓట్ల లెక్కింపు కోసం సర్వం సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా 11 మున్సిపాలిటీలల్లో 256 వార్డులకు మూడు లక్షల 41వేల ఎనిమిది వందల ఆరు మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 350 వార్డులు ఉన్నాయి. ఇలా ఉంటే జోగిపేట - అందోల్ లోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి సంబంధించి జిల్లా పరిషత్ హై స్కూల్ చిట్ల పోతారం, గుమ్మడిదల మున్సిపల్ ఓట్ల లెక్కింపు జిల్లా పరిషత్ హై స్కూల్ గుమ్మడిదల, ఇంద్రేశం మున్సిపాలిటీకి సంబంధించిన ఓట్ల లెక్కింపు తెలంగాణ గిరిజన వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ పెద్దకంజెర్ల లో ఓట్ల లెక్కింపు జరుగుతాయి. ఇస్లాపూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఇస్నాపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో లెక్కించనున్నారు. చిన్నారం మున్సిపల్ ఓట్ల లెక్కింపు మండల పరిషత్ కార్యాలయం జిన్నారం, కోహిర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బెహర్వాడిలో, నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జుక్కల్లో నిర్వహిస్తారు. సదాశివపేట మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పి ఎస్ ఆర్ నగర్ సదాశివపేటలో, సంగారెడ్డి మున్సిపల్ ఓట్ల లెక్కింపు తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఇందుకోసం 90 మంది రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం వార్డులు 256, 541 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి 1,000 ఓట్లకు ఒక టేబుల్ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సందర్భంలో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి రావాలని అధికారులు సూచించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన తర్వాత ఓట్లను లెక్కించడం అన్నారు. ప్రతి 25 ఓట్లను ఒక బెండలుగా మార్చి ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది.

## పటాన్ చెరులో గర్జించిన కార్మిక లోకం

- నూతన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్
- బిఆర్టియు ఆధ్వర్యంలో 500 ద్విచక్ర వాహనాలతో భారీ నిరసన ర్యాలీ..
- హాజరైనా ఎమ్మెల్యే జిఎంఆర్ తో, బిఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్

**సంగారెడ్డి ప్రజా వాయిస్ :** కేంద్ర ప్రభుత్వం అతి త్వరలో అమలు చేయబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఐలా కార్యాలయం నుండి పాషా మైలారం పారిశ్రామిక వాడ వరకు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ర్యాలీని ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో నూతన కార్మిక చట్టాల బిల్లు అమలు అయితే కార్మిక లోకం అణచివేతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులను సైతం కాలరాసేలా నూతన చట్టాలు రూపొందించారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టాల అమలులో పునరాలోచించకపోతే కార్మిక లోకం నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## గ్రామీణ విద్యార్థులు సాంకేతికతతో ఎదగాలి

- పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా గ్రామీణ విద్యార్థులు ఎదగాలి.
- బాలికలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తే వారు అధికంగా ఎదుగుతారు.
- హన్మంత్రాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు కంప్యూటర్ల అందజేత.
- ఇన్ఫోసిస్ మేనేజర్ మర్రి రాపాక స్వాతి రాపాక నాగరాజ్

**ప్రజా వాయిస్, జనగామ జిల్లా :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో జనగామ జిల్లా నర్మెట్ట మండలం హన్మంత్రాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ కు ఇన్ఫోసిస్ ప్రతినిధులు కంప్యూటర్లను విరాళంగా అందజేశారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫోసిస్ మేనేజర్ మర్రి రాపాక స్వాతి మరియు సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు ఈ పరికరాలను పాఠశాలకు అప్పగించారు.

**డిజిటల్ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు**

ఈ సందర్భంగా రాపాక నాగరాజు మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రాథమిక అవసరంగా మారిందని అన్నారు. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా గ్రామీణ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే శాస్త్ర సాంకేతికతపై పట్టు సాధించాలి. ముఖ్యంగా బాలికలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తే, వారు ఆర్థికంగా ఎదగడమే కాకుండా వారి కుటుంబాలను ఉన్నత స్థితికి తీసుకెళ్లగలరు" అని ఆయన పేర్కొన్నారు.

**సుధామూర్తి ఆశయమే స్ఫూర్తి**

ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మార్గదర్శి, ప్రముఖ సామాజిక సేవకురాలు సుధామూర్తి ఆశయాలకు అనుగుణంగా, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు తోడ్పాటునందించే క్రమంలో ఈ కంప్యూటర్లను అందజేసినట్లు రాపాక స్వాతి తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

**పాల్గొన్న ప్రతినిధులు:**

ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి సహకరించిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పజ్జూరి జయహరి,
కృష్ణ జీవన్ బజాజ్ (లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ లక్ష్మి. గ్రామ సర్పంచ్ మంజుల ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మురళీధర్ ఉప సర్పంచ్ పాపన్న వార్డు మెంబర్
ప్రజాపతి జయమ్మ ముఖ్య అతిథి పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు ఇన్ఫోసిస్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆర్జీ-3 ఏరియాలో అటవీ శాఖ నోడల్ ఆఫీసర్ పర్యటన

- 102 హెక్టార్ల సి.ఏ. ల్యాండ్ అప్పగింపు ఏర్పాట్లపై సమీక్ష
- సంబంధిత అధికారులతో సమగ్ర సమావేశం



**ప్రజా వాయిస్, రామగిరి పెద్దపల్లి జిల్లా :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ-3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ సి. శరవణన్ (ఐఎఫ్ఎస్) పర్యటించారు. ముందుగా రామగిరి అతిథి గృహంలో ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్, రామగుండం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఉపరితల గని కోసం రామగుండం ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ఉపరితల గని పరిధిలోని ఓబీ డంప్‌పై కేటాయించిన 102 హెక్టార్ల సి.ఏ. ల్యాండ్ భూమిని అటవీ శాఖకు అప్పగించే ప్రక్రియపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎస్టేట్స్ విభాగం జీఎం టి. లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ-3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ భూముల అప్పగింత, పునర్వనీకరణ చర్యలపై వివరాలు తెలియజేశారు.
పర్యటనలో హైదరాబాద్ నుండి విచ్చేసిన అటవీ శాఖ డిప్యూటీ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ డి. సంహిత, సైంటిఫిక్ ఆఫీసర్ నవీన్, సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఫర్హెన్, కాళేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ బి. ప్రభాకర్ (ఐఎఫ్ఎస్), డీఎఫ్ఓ శివయ్య, ఎఫ్ఆర్ఓలు వినయ్ నాయక్, రమేష్ తదితర అటవీ, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.